www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాప్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 64 | గురువారం | 26, డిసెంబర్ 2024 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## కాంగ్రెస్.. శంకుస్థాపనల స్పెషలిస్ట్!



- ప్రాజెక్టులు 35-40 ఏళ్లు ఆలస్యం
- మధ్యప్రదేశ్‌లో ప్రధాని మోదీ ధ్వజం
- నదుల అనుసంధాన ప్రాజెక్టుకు శంకుస్థాపన
- కేన్-బేట్వా నదీ అనుసంధానం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన మోదీ

**ఖజురహో, డిసెంబరు 25:** గత కాంగ్రెస్ ప్రభుత్వాలపై ప్రధాని మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రాజెక్టులకు శంకుస్థాపనలు

మిగతా 2లో..

## కెనడా కాలేజీలపై ఈడీ దర్యాప్తు



**మహారాష్ట్ర, గుజరాత్‌లోని 8 చోట్ల సోదాలు**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (వార్త వేదిక సూర్య):** కెనడా సరిహద్దుల మీదుగా అమెరికాలోకి భారతీయులను అక్రమంగా తరలిస్తున్న వ్యవహారంపై ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. ఇందులో కొందరు భారత్‌కు చెందిన వ్యక్తులు, సంస్థలతో పాటు కెనడాలోని కొన్ని కాలేజీల పాత్ర ఉందని చెబుతోంది. గుజరాత్‌లోని డిగుంచా గ్రామానికి చెందిన నలుగురు సభ్యుల కుటుంబం 2022 జనవరి 19న కెనడా-అమెరికా సరిహద్దును అక్రమంగా

మిగతా 2లో..

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పోలీసుల నోటీసులు



**హైదరాబాద్,డిసెంబర్ 25 (వార్త వేదిక సూర్య):** హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి బంజారాహిల్స్ పోలీసులు నోటిసులు ఇచ్చారు. గురువారం ఉదయం 10 గంటలకు విచారణకు రావాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. బంజారాహిల్స్ సీఐ విధులకు ఆటంకం కలిగించారనే కేసులో విచారణకు హాజరుకావాలని ఈ నోటీసులిచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై ఈ నెల 4వ తేదీన బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయనతో పాటు 20మంది

మిగతా 2లో..





# మాది పేదల ప్రభుత్వం

- పేదలకు అనుకూలంగా నిర్ణయాలు
- మెదక్ చర్చి క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్
- వనదుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు

**మెదక్,డిసెంబర్25(వార్త వేదిక సూర్య):** వందేళ్లు పూర్తిచేసుకున్న మెదక్ చర్చికి దేశస్థాయిలో గుర్తింపు ఉందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్రిస్మస్ సందర్భంగా మెదక్ చర్చిలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు విజ్ఞప్తి మేరకు మెదక్ చర్చి అభివృద్ధికి నిధులు కేటాయించామని చెప్పారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఇక్కడికి వచ్చానని.. సీఎం హోదాలో మళ్లీ వస్తానని అప్పట్లో మాటిచ్చానని రేవంత్‌రెడ్డి గుర్తుచేసుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా అందరినీ కలుసుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లలో దళిత, గిరిజన క్రైస్తవులకు అత్యధికంగా లబ్ధి చేకూరుతుందన్నారు. ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10లక్షలకు పెంచామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పారు. రైతులకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేశామని సీఎం వివరించారు. మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఏసు భక్తులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. వందేళ్లు పూర్తి చేసుకున్న మెదక్ చర్చి గొప్ప దేవాలయంగా గుర్తింపు

మిగతా 2లో..



## వాజ్‌పేయ్‌కు ప్రముఖుల నివాళి

- అటల్ బిహారీ వాజ్‌పేయి నాణెన్ని విడుదల చేసిన ప్రధాని మోదీ
- వాజ్‌పేయికి ఘన నివాళులర్పించిన రాష్ట్రపతి, ప్రధాని ప్రముఖులు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (వార్త వేదిక సూర్య):** దివంగత ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయీ 100వ జయంతి ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక నాణేన్ని విడుదల చేశారు. వాజ్‌పేయీ వందవ జయంతి సందర్భంగా రూ.100 స్మారక నాణేన్ని రిలీజ్ చేశారు. అంతేకాకుండా స్టాంప్‌ను కూడా మోదీ విడుదల చేశారు. మరోవైపు వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంగా ఇవాళ ఢిల్లీలోని సదైవ్ అటల్ స్మారకం వద్ద నేతలు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళి అర్పించారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌కడ్, స్పీకర్ ఓం బిర్లా , ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా, హెచ్‌డీ కుమార స్వామి ఇతర కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ఏపీ సీఎం చంద్రబాబు సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, బీజేపీ నేతలు వాజ్‌పేయికి నివాళి అర్పించారు.

## హరిత ఇంధనానికి పెరుగుతున్న డిమాండ్

- కొత్త క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ విధానం తీసుకొస్తున్నం: భట్టి



**హైదరాబాద్,డిసెంబర్25(వార్త వేదిక సూర్య):** హరిత ఇంధనానికి పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి, జాతీయ స్థాయిలో పెట్టుకున్న లక్ష్యాన్ని అందుకోడానికి తెలంగాణ ప్రభుత్వం ఒక కొత్త క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ విధానాన్ని ప్రతిపాదించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. 2030 నాటికి స్వచ్ఛమైన, స్థిరమైన 20 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో

మిగతా 2లో..



## బాధిత కుటుంబానికి రూ.2కోట్ల సాయం

- సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన
- బాధిత కుటుంబానికి 2కోట్ల సాయం
- ఆస్పత్రిలో బాలుడు శ్రీతేజ్‌కు పరామర్శ
- చెక్కును దిల్‌రాజ్‌కు అందించిన అరవింద్

**హైదరాబాద్,డిసెంబర్25(వార్త వేదిక సూర్య):** సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో బాధిత కుటుంబానికి రూ.2కోట్ల సాయం అందజేయనున్నట్లు

మిగతా 2లో..



## మిత్రపక్షాల మధ్య మరింత సమన్వయం

- నడ్డా నివాసంలో ఎన్డీఏ పక్షాల భేటీ
- అమిత్ షా, చంద్రబాబు తదితరుల హాజరు

**న్యూఢిల్లీ,డిసెంబర్25(వార్త వేదిక సూర్య):** పార్లమెంట్ లోపల, బయటా మిత్రపక్షాల సమన్వయం మరింత పెంచుకోవడంపై ఎన్డీయే పక్షాలు దృష్టి సారించాయి. ఈ మేరకు ఢిల్లీలో భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో ఎన్డీయే పక్షాల ముఖ్యనేతలు చర్చలు జరిపారు. ఈ సమావేశానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, తెలుగు దేశం అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు, జేడీఎస్ ముఖ్యనేత కుమారస్వామి, ఇతర నేతలు హాజరయ్యారు. అంబేడ్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యల నేపథ్యంలో పార్లమెంట్‌లో

మిగతా 2లో..





**విదేశీ గడ్డపై వాజపేయి అమృతం కురిపిస్తే..**

## రాహుల్ విషం కక్కుతున్నారు

- ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు
- బతికినన్న రోజులు అంబేడ్కర్‌ను అవమానించిన కాంగ్రెస్
- వాజ్‌పేయ్ శతజయంతి వేడుకల్లో కిషన్ రెడ్డి, బండి

**హైదరాబాద్,డిసెంబర్25(వార్త వేదిక సూర్య):** సిద్ధాంతానికి అనుగుణంగా, కార్యకర్తల ఆధారంగా పనిచేసే పార్టీ భారతీయ జనతా పార్టీ. వాజ్ పేయి తన జీవితాంతం నైతిక విలువలతో.. పత్రికా విలేకరిగా, జనసంఘ్ పార్టీ అధ్యక్షుడిగా, పార్లమెంటు సభ్యులుగా, జనతా పార్టీలో విదేశాంగ మంత్రిగా, భారతీయ జనతా పార్టీ వ్యవ స్థాపక అధ్యక్షుడిగా, ప్రధానమంత్రిగా సుదీర్ఘమైన రాజకీయ పరిపాలన అందించారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఎక్కడా తలొగ్గకుండా పనిచేస్తూ, లక్షలాది మంది భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను ముందుకు నడిపించిన గొప్ప యోధుడు వాజ్ పేయి.(వాజ్‌పేయి స్థాపించిన భారతీయ జనతా

మిగతా 2లో..



## మహిళలను నమ్మించి మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్

- తక్షణమే ప్రతి మహిళకు ౦ రూ.2500 ఇవ్వాలి
- 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీల పంపిణీ ఏమైంది ?
- తులం బంగారం ఏమైంది?
- క్రిస్మస్ సందర్భంగా మెదక్ చర్చిని సందర్శించిన ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్,డిసెంబర్25(వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలను నమ్మించి మోసం చేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. మహిళల పట్ల ప్రభుత్వానికి నిర్లక్ష్యం, వివక్ష ఎందుకని నిలదీశారు. ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసే సోయి ప్రభుత్వానికి లేదని విమర్శించారు. తక్షణమే మహిళలకు నెలకు రూ 2500 ఇవ్వడం, 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలను పంపిణీ చేసే కార్యక్రమాలను మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు. క్రిస్మస్ సందర్భంగా బుధవారం నాడు ఎమ్మెల్సీ కవిత మెదక్ చర్చిని సందర్శించారు. అక్కడ ప్రార్థనలు చేశారు. అనంతరం మెదక్ లోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనలో క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరల పంపిణీ ఎగిరిపోయాయని విమర్శించారు. "క్రిస్మస్ సందర్భంగా మెదక్ చర్చిని సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మిగతా 2లో..



## నేడు సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ ప్రముఖుల భేటీ

- కమాండ్ కంట్రోల్ వేదికగా సమావేశం
- చిరంజీవి తదితరులు హాజరు కానున్నట్లు సమాచారం

**హైదరాబాద్, డిసెంబర్25(వార్త వేదిక సూర్య):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో టాలీవుడ్ సినీ ప్రముఖులు సమావేశానికి అపాయింట్‌మెంట్ ఖరారు అయింది. గురువారం ఉదయం 10.00 గంటలకు బంజారాహిల్స్‌లోని

మిగతా 2లో..

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బుధవారం మర్యాద పూర్వకంగా తన నివాసంలో కలిసి, సత్కరించిన ఏపీ రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## నేడు సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ ప్రముఖుల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ ప్రముఖులు సమావేశం కానున్నారు. టాలీవుడ్ నుంచి మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజుతోపాటు పలువురు నిర్మాతలు, దర్శకులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఇక ప్రభుత్వం తరఫున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ తదితరులు ఈ సమావేశంలో పాల్గొనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా సినిమా పరిశ్రమల సమస్యలే ఎజెండాపైనే చర్చ జరగనుందని ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి. కానీ అల్లు అర్జున్ ఎపిసోడ్ నేపథ్యంలో రేపటి భేటీపై తీవ్ర ఆసక్తి నెలకొంది. అల్లు అర్జున్, రష్మిక జంటగా నటించిన పుష్ప 2 డిసెంబర్ 5వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. అయితే డిసెంబర్ 04వ తేదీ రాత్రి ఈ చిత్రాన్ని హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్‌లో ప్రీ రిలీజ్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ చిత్రాన్ని అభిమానులతో వీక్షించేందుకు హీరో అల్లు అర్జున్, హీరోయిన్ రష్మిక తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా తొక్కిసలాట చోటు చేసుకుంది. దీంతో రేవతి అనే మహిళ చనిపోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డారు. దీంతో కిమ్స్ ఆసుపత్రిలో శ్రీతేజ్ చికిత్స పొందుతున్నాడు. మరోవైపు ఈ వ్యవహారంలో హీరో అల్లు అర్జున్‌పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ క్రమంలో అతడిని పోలీసులు అరెస్ట్ చేసి.. జైలుకు తరలించారు. దీంతో అతడు కోర్టును ఆశ్రయించగా.. బెయిల్ మంజూరు అయింది. దీంతో అల్లు అర్జున్ బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ పరిణామాల నేపథ్యంలో అసెంబ్లీలో సైతం ఈ వ్యవహారంపై తీవ్ర చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం వ్యాఖ్యలపై హీరో అల్లు అర్జున్ స్పందించారు.

నేపథ్యంలో పుష్ప 2 చిత్రం విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద చోటు చేసుకున్న పరిణామాలకు సంబంధించిన సీసీ ఫుటేజ్‌లతోపాటు ఆ సమయంలో విధుల్లో ఉన్న పోలీసులు సైతం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇంకోవైపు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను టాలీవుడ్ పరిశ్రమకు చెందిన వారు పరామర్శిస్తున్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పోలీసుల నోటీసులు


(మొదటి పేజీ తరువాయి)

అనుచరులపై సైతం కేసు నమోదైంది. విధులను అడ్డగించడంతో పాటు బెదిరింపులకు దిగారని ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే, సీఎం రేవంత్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ ఐజీ శివధర్‌రెడ్డి కలిసి తన ఫోన్‌ని ట్యాప్ చేస్తున్నారని.. వీరిద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫిర్యాదు చేసేందుకు ఈ నెల 4వ తేదీన పాడి కౌశిక్ రెడ్డి పీఎస్‌కి వెళ్లారు. బంజారాహిల్స్ ఏసీపీకి ఉదయం ఫోన్ చేస్తే మధ్యాహ్నం 3 గంటలకు రమ్మన్నారని.. తాను స్టేషన్‌కు వెళ్లేకన్నా ముందే ఏసీపీ వెళ్లిపోయారని.. సీఐ సైతం వెళ్లిపోయేందుకు ప్రయత్నిస్తే తనతో పార్టీ కార్యకర్తలు ప్రశ్నించానని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తాను ఎమ్మెల్యే అనే గౌరవం లేకుండా సీఐ ప్రవర్తించారని.. డీజీపీ కన్నా ఎక్కువ ప్రోటోకాల్ ఎమ్మెల్యేకు ఉంటుందని .. పదవులు లేని సీఎం సోదరులకు పోలీసులు వంగి వంగి దండాలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మాది పేదల ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

పొందిందని తెలిపారు. చారిత్రక చర్చి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. అలాగే మెదక్ చర్చితో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా రేవంత్ గుర్తుచేశారు. శతాబ్ది





ఉత్సవాలు, భక్తులతో క్రిస్మస్ జరుపుకోవాలనే ఇక్కడకు వచ్చానని తెలిపారు. తమది పేదల ప్రభుత్వమని.. పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంలో దళితులు, గిరిజనులకు మేలు జరుగుతోందన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్‌తో పాటు మంత్రులు పొంగులేటి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు.

కాగా.. మెదక్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వనదుర్గామాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు చేశారు.

అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ రఘునందన్ రావు తదితరులు వన దుర్గాదేవిని దర్శించుకున్నారు.

ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో మెదక్ చేరుకున్న సీఎం రేవంత్.. అక్కడ ఏడుపాయల వనదుర్గా భవాని ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మెదక్ చర్చికి చేరుకున్నారు. అక్కడ చర్చి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. ఆపై అక్కడ నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

# మిత్రపక్షాల మధ్య మరింత సమన్వయం

(మొదటి పేజీ తరువాయి)

రేగిన దుమారం సహా పలు రాజకీయ అంశాలపై ఎన్డీయే నేతలు చర్చించినట్టు తెలిసింది. వాజ్‌పేయీ శత జయంతి వేళ సుపరిపాలన అంశంపైనా నేతలు సమాలోచనలు జరిపారని సమాచారం. జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లును ఇప్పటికే జేపీసీకి పంపినందున అక్కడ కూడా సమన్వయం ఆవశ్యకతపై చర్చించినట్టు తెలిసింది. మిత్రపక్షాల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవడం సహా కేంద్ర ప్రభుత్వ పథకాలను లోక్‌సభ నియోజకవర్గాల్లో సమర్థంగా అమలు చేసే అంశాలపై చర్చించినట్టు సమావేశం అనంతరం తెదేపా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చెప్పారు. ఎన్డీయే భేటీ తర్వాత భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సుమారు 15 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఆ తర్వాత నడ్డా నివాసం లోనే కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి.. సీఎం చంద్రబాబును కలిశారు. విశాఖ ఉక్కు పరిశ్రమను గట్టెక్కించడంపై చర్చించారు. అనంతరం రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్.. చంద్రబాబుతో భేటీ అయ్యారు. రైల్వే జోన్ సహా, రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి అంశాలు చర్చకు వచ్చినట్టు తెలిసింది. చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుతో పాటు పలువురు ఎన్డీయే మిత్ర పక్షాలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సమావేశానికి సంబంధించిన అజెండాను అధికారికంగా ప్రకటించనప్పటికీ.. సుపరిపాలన, తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం. ఈ భేటీలో పాల్గొన్నవారిలో జేడీయూ నేత, కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్, అప్నాదళ్ (ఎస్) అధ్యక్షురాలు, కేంద్రమంత్రి అనుప్రియా పటేల్, జేడీఎస్ నేత, కేంద్రమంత్రి హెచ్‌డీ కుమారస్వామి, హిందుస్థానీ అవామ్ మోర్చా (ఎస్) నేత, కేంద్రమంత్రి జితన్ రామ్ మాంఝీ, ఆర్ఎల్ఎం అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహా, భారత్ ధర్మ జనసేన పార్టీ అధ్యక్షుడు తుషార్ వెల్లప్పల్లి తదితరులు హాజరయ్యారు. మరోవైపు, దేశ వ్యాప్తంగా ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేం దుకు ఉద్దేశించిన రెండు బిల్లుల పరిశీలనకు పీపీ చౌధరి సారథ్యంలో ఏర్పాటైన జేపీసీ జనవరి 8న సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# మహిళలను నమ్మించి మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్

(మొదటి పేజీ తరువాయి)

మహిళలకు నెలకు 2500 ఇస్తామని ప్రకటిస్తారని మహిళలు ఆశించారు. కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామని ప్రకటన చేస్తారని ప్రజలు ఆశించారు.

కానీ రేవంత్ రెడ్డి అలాంటి ఆలోచన చేయడం లేదు.” అని వ్యాఖ్యానించారు. మహాలక్ష్మీ పథకం కింద నెలకు రూ. 2500 చెల్లించకపోవడంతో ప్రభుత్వం ఆడబిడ్డలకు ఇప్పటికీ రూ. 30 వేలు బాకీ పడిందని వివరించారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు తక్షణమే స్కూటీల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కిట్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేయడం దారుణమని అన్నారు. ఈ పథకాన్ని నిలిపివేయడం వల్ల ప్రసవాలకు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్తున్నారని, తద్వారా ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 40 శాతం నేరాలు పెరగడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. నేరాల రేటు పెరగడం ప్రభుత్వం మహిళల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధును ఎగ్గొట్టిందని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు.

తక్షణమే రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కింద అర్హులను తగ్గించే ప్రయత్నం చేయవద్దని ప్రభుత్వానికి సూచించారు. “కేంద్ర ప్రభుత్వపు నిబంధలను అమలు చేస్తే 30 శాతం రైతులకు కూడా రైతు భరోసా రాదు. నిబంధనల పేరిట కారు ఉందనో, ఆదాయపు పన్ను చెల్లిస్తున్నారనో, మరైనా సాకు చెప్పి సాగు చేసే రైతులకు రైతు భరోసా ఎగ్గొడితే చూస్తూ ఊరుకోబోము”

రాష్ట్రంలో ఇప్పటి వరకు 30 శాతం వరి ధాన్యాన్ని కూడా ప్రభుత్వం సేకరించలేదని ఎండగట్టారు. ధాన్యానికి బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం... ఇప్పుడు కేవలం సన్న వడ్లకే పరిమితం చేసిందని, అది కూడా సరిగ్గా ఇవ్వడం లేదని విమర్శించారు. మాట మార్చడం తప్పా ప్రభుత్వంలో ఏం కనిపించడం లేదని, మొక్కజొన్నలు, కందులు, సోయాబీన్, పత్తి వంటి పంటలను మద్ధతు ధరను పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు.

చెక్కర ఫ్యాక్టర్లను ఎప్పుడు తెరిపిస్తారని ప్రభుత్వాన్ని నిలదీశారు. బోధన్, మెదక్ తో పాటు ఇతర మూతబడిన షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, కాబట్టి ఆ దిశగా తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంకా రేషన్ కార్డులు ఇవ్వలేదని, వాటిని త్వరగా జారీ చేసి ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి రేషన్ బియ్యం పంపిణీ చేయాల్సిందేనని స్పష్టం చేశారు. మెదక్‌కు నీళ్లు వచ్చే కాళే శ్వరం ప్యాకేజీ 19 పనులను ప్రభుత్వం నిలిపివేడయం దారుణమని అన్నారు. కేసీఆర్ పై కోపాన్ని మెదక్ ప్రజలపై తీర్చుకుంటే ఏమొస్తుందని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరోవైపు, తెలంగాణకు తలమానికం మెదక్ చర్చి అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీఆర్ఎస్ కేసీఆర్ కు క్రైస్తవులకు పేగుబంధం ఉందని, తెలంగాణ కోసం ప్రార్థన చేయని చర్చి లేదని గుర్తు చేశారు. మత సహనానికి నిదర్శనం మెదక్ అని స్పష్టం చేశారు. మెదక్ జిల్లాను కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు.

కేసీఆర్ గోదావరి జలాలతో సింగూరును నింపారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు శేరి శుభాష్ రెడ్డి, యాదవ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మెన్లు మఠం భిక్షపతి, మేడే రాజీవ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్.. శంకుస్థాపనల స్పెషలిస్ట్!

(మొదటి పేజీ తరువాయి)

చేయడంలో ఆ పార్టీ స్పెషలిస్టు అని ఎద్దేవా చేశారు. పునాది రాళ్లు వేసినా.. ప్రాజెక్టులను 35-40 ఏళ్లు ఆలస్యం చేసిందని..




ఉత్తుత్తి ప్రకటనలు మాత్రమే చేస్తుందని.. ప్రజాప్రయోజనాలు దానికి పట్టవని ధ్వజమెత్తారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో కెన్-బెత్వా నదుల అనుసంధానానికి ఆయన శంకుస్థాపన చేశారు. దేశంలో జలసంరక్షణ చర్యలను కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని.. ముఖ్యంగా బుందేల్‌ఖండ్ వంటి ప్రాంతాల్లో రైతుల అవసరాలను గుర్తించడంలో విఫలమయ్యాయని ఈ సందర్భంగా జరిగిన సభలో చెప్పారు. అంబేద్కర్‌ను అమిత్‌షా అవమానించారంటూ ఉద్యమిస్తున్న కాంగ్రెస్‌పై మండిపడ్డారు. దేశ జలసంరక్షణ విధానాల రూపకల్పనలో అంబేద్కర్ పాత్ర చాలా ఉందని, నేడు కేంద్ర జలసంఘం ఉనికి ఉందంటే ఆయన చొరవ, దూరదృష్టే కారణమని చెప్పారు. ఆయన కృషిని కాంగ్రెస్ ఏనాడూ గుర్తించ లేదని, ఆయనకు ఇవ్వాల్సినంత క్రెడిట్ ఇవ్వలేదని ఆక్షేపించారు. ‘అధికారం తన జన్మహక్కు అని కాంగ్రెస్ భావిస్తుంది. కానీ సత్పరిపాలన అందించడంలో విఫలమైంది.

శంకుస్థాపనలు చేసిన తర్వాత దశాబ్దాలపాటు ప్రాజెక్టుల జోలికి వెళ్లలేదు. కాంగ్రెస్, ప్రభుత్వం కలిసి సాగవు’ అని వ్యాఖ్యానించారు. నీటి కొరతను నివారించడానికి నదుల అనుసంధాన ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ఈ 21వ శతాబ్దిలో సమృద్ధిగా నీరు, నీటి ప్రాజెక్టుల సమర్థ నిర్వహణ ఉన్న దేశాలే ముందుకెళ్తాయన్నారు. మధ్యప్రదేశ్‌లో గ్రామీణాభివృద్ధి కోసం 1,153 అటల్ గ్రామ సేవాసదన్‌లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ బెత్వా, కెన్ నదుల జలాలను రెండు కలశాల్లో ఆయనకు అందజేశారు. ఆ నీటితో అనుసంధాన ప్రాజెక్టు నమూనాను ఆయన అభిషేకించారు.

# విదేశీ గడ్డపై వాజపేయి అమృతం కురిపిస్తే.. రాహుల్ విషం కక్కుతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

పార్టీలో మన మంతా సభ్యులుగా చేరడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తు న్నాను. దేశంలో పాస్ పోర్టు రావాలంటే సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితుల నుంచి... సులభ తరంగా ప్రతిఒక్కరికి పాస్‌పోర్టు వచ్చేలా అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. ఐక్యరాజ్యసమితిలో మొదటిసారిగా హిందీలో ప్రసంగించి భారతదేశం యొక్క ప్రత్యేకతను చాటిచెప్పారు.

ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో ఇతర దేశాల ప్రతినిధులు ఆ దేశానికి చెందిన జాతీయ, ప్రాంతీయ భాషల్లో మాట్లాడుతుంటే.. తాను కూడా భారతీయ భాష (హిందీ)లో మాట్లాడుతామంటూ మొరార్జీ దేశాయ్ అనుమతితో ఐక్యరాజ్యసమితి సదస్సులో ప్రసంగించారు. ఇది చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన విషయం. నేడు లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న రాహుల్ గాంధీమాత్రం విదేశాలకు వెళ్లి భారతదేశంపై విషం కక్కుతూ, రాజ్యాంగబద్ధమైన సంస్థలను అవహేళన చేస్తూ, ప్రపంచ దేశాల్లో భారతదేశానికి చెడ్డపేరు వచ్చేలా ప్రవర్తిస్తున్నాడు. భారతదేశంలోని పార్లమెంటు వ్యవస్థకు వ్యతిరేకంగా, ఎన్నికల కమిషన్ కు, న్యాయస్థానాలు, రక్షణ వ్యవస్థకు వ్యతిరేకంగా, అవహేళన చేస్తూ రాహుల్ మాట్లాడు తున్నాడు. కాంగ్రెస్ పాలనలో పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు.. ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న అటల్ బిహారీ వాజ్ పేయి ని ఐక్యరాజ్యసమితి సదస్సులో పాల్గొనాలని కోరి, భారత ప్రతినిధిగా పంపించారు. వాజ్‌పేయి దేశ గౌరవాన్ని మరింత పెంచేలా ప్రపంచ వేదికపై మాట్లాడారు. దీంతో, ఈనాటి ప్రతిపక్ష నాయకుడికి, ఆనాడు ప్రతిపక్ష నాయకుడికి ఎంత తేడా ఉందో అర్థం చేసుకోవచ్చు. రూ.77 వేల కోట్లతో స్వర్ణచతుర్భుజి ప్రాజెక్టు పేరుతో జాతీయ రహదారులు నిర్మించి అన్ని రాష్ట్రాలను అను సంధానం చేసేలా పాలన అందించారు. అదే స్ఫూర్తితో నరేంద్ర మోదీ అన్ని జిల్లాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేసేలా పనిచేస్తున్నారు.

వాజ్ పేయి ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన ద్వారా ప్రత్యేక కార్యాచరణతో ప్రతి గ్రామంలో రోడ్లు నిర్మించారు. రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టి రైతలును ప్రోత్సహించారు. దేశంలో మౌలిక వసతుల కల్పనతో పాటు పేద ప్రజలకు అనేక ఇండ్లు కట్టించారు. వాజ్ పేయి హయాంలో దేశంలో వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజనకు సంబంధించిన జాతీయ కార్యక్రమాన్ని హైదరాబాద్ నగరం లోని ఎల్బీ స్టేడియంలోనే ప్రారంభించారు. వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన కార్యక్రమం తర్వాత కాంగ్రెస్ పార్టీ తెలం గాణలోని పేదలకు ఇండ్లు కట్టివ్వలేదు. కేసీఆర్ ప్రభుత్వం ఇండ్లకు భూమిపూజ కూడా చేయలేదు.

కార్గిల్ యుద్ధంలో పాకిస్థాన్ ను ఓడించడంలోనూ వాజ్ పేయి కీలక పాత్ర పోషించారు. భారత భద్రతా అవసరాల నిమిత్తం అమెరికా ఒత్తిళ్లకూ లొంగకుండా వాజ్‌పేయి సారథ్యంలోని ప్రభుత్వం అణుశక్తి దేశంగా భారత్‌ను తయారు చేసుకునేందుకు రాజస్థాన్ లోని ప్రోఖ్రాన్‌లో అణుపరీక్షలను విజయవంతంగా నిర్వహించారు. భారత్ ను అణుశక్తి కలిగిన దేశంగా నిర్మించారు. వాజ్‌పేయి కఠోరమైన జాతీయ భావజాలంతో పని చేశారు. పార్లమెంటులో వాజ్ పేయి ఉపన్యాసాన్ని అన్ని పార్టీల నాయకులు శ్రద్ధగా వినేవారు. వాజ్ పేయి బహిరంగ సభకు స్వచ్ఛందంగా లక్షలాది మంది ప్రజలు తరలివచ్చేవారు. దేశ రక్షణ కోసం, భారతదేశ గౌరవం కోసం వాజ్ పేయి నాయకత్వంలో ప్రారంభించిన భారతీయ జనతా పార్టీలో పనిచేసే అవకాశం మనకు లభించింది. ప్రజల మద్దతుతో ఈరోజు అధికారంలో ఉన్నాం.

నరేంద్ర మోదీ మూడుసార్లు ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అద్భుత పరిపాలనను అందిస్తున్నారు. విదేశాంగ విధానంలో, ప్రజలకు సేవచేసే వెల్ఫేర్ యాక్టివిటీస్ లో మార్పులు తీసుకొచ్చారు. డిజిటల్ ఇండియాతో కొత్త సాంకేతికతో అనేక మార్పులు తీసుకొచ్చారు.

నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రపంచంలో 5వ ఆర్థిక దేశంగా భారతదేశం ఎదిగింది. వాజ్‌పేయి స్ఫూర్తితో రానున్న మూడు సంవత్స రాల్లో దేశం కోసం పనిచేసే లక్షమంది యువకులను రాజకీయ నాయకులుగా తయారుచేయాలని మోదీజీ పిలుపు నిచ్చారు. అటల్ బిహారీ వాజ్ పేయి స్ఫూర్తితో యువతను బిజెపిలోకి తీసుకురావాలి. బడుగు బలహీన వర్గాలకు సేవలందించాలి. దేశంలో మౌలిక వసతులను కల్పించే దిశగా పనిచేయాలి. సేవాభావంతో పనిచేసే వ్యవస్థను మరింత పటిష్టం చేసుకునేలా పనిచేయాలి. ప్రతి పోలింగ్ బూత్ నుంచి ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్త కష్టించి పనిచేయాలని కోరుతున్నాను.

## బాధిత కుటుంబానికి రూ.2కోట్ల సాయం

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాత అల్లు అరవింద్ తెలిపారు. కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించిన అనంతరం ఆయన ఈ మేరకు తన నిర్ణయాన్ని ప్రకటించారు. నటుడు అల్లు అర్జున్ తరఫున రూ.కోటి.. పుష్ప2 నిర్మాతలు, దర్శకుడు సుకుమార్ చెరో రూ.50లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సంబంధిత చెక్కులను ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజుకు అల్లు అరవింద్ అందజేశారు. దిల్ రాజు, పుష్ప 2 నిర్మాత రవిశంకర్‌తో కలిసి అల్లు అరవింద్ కిమ్స్ ఆస్పత్రికి వెళ్లారు. శ్రీతేజ్‌ను ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. బాలుడు తండ్రి భాస్కర్‌తో మాట్లాడారు. అనంతరం అల్లు అరవింద్ మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. ‘శ్రీతేజ్ ప్రస్తుతం కోలుకుంటున్నాడని, వెంటిలేషన్ తీసేశారని,. బాలుడు త్వరలోనే మనందరి మధ్య తిరుగుతాడని ఆశిస్తున్నానని అన్నారు. న్యాయపరమైన అంశాల కారణంగా బాధిత కుటుంబ సభ్యులను కలవలేకపోతున్నా. అన్ని రకాల అనుమతులు తీసుకుని శ్రీతేజ్‌ను 10 రోజుల క్రితం పరామర్శించా. ఆ సమయంలో వెంటిలేషన్‌పై ఉన్నాడని అల్లు అరవింద్ తెలిపారు. ‘నిన్నటికి, ఈరోజుకి బాలుడి ఆరోగ్యం కాస్త మెరుగు పడింది. అతడి హెల్త్ కండిషన్ బాగుందని వైద్యులు తెలిపారు. బాలుడి కుటుంబానికి అల్లు అర్జున్, ’పుష్ప 2’ నిర్మాతలు, దర్శకుడు ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్‌మెంట్ అడిగాం. సినీ ప్రముఖులతో ముఖ్యమంత్రిని కలిసి చర్చిస్తాం. హీరోలు, దర్శకులు, నిర్మాతలం కలిసి వెళ్తాం. గురువారం ఉదయం 10 గంటలకు సమావేశం ఉంటుందని దిల్ రాజు తెలిపారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్ అయినందుకు సీఎంను కలుస్తున్నారా? ప్రభుత్వం, సినీ పరిశ్రమ మధ్య చోటుచేసుకున్న పరిణామాల గురించి వెళ్తున్నారా? అని దిల్ రాజును మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. తాను చిత్ర పరిశ్రమ వ్యక్తినని, ఇండస్ట్రీ-ప్రభుత్వం మధ్య వారధిగా ఉండాలని సీఎం బాధ్యత ఇచ్చారని, అదే చేస్తున్నానన్నారు. అల్లు అర్జున్‌ను కలిశారా అని అడగ్గా ఇంకా లేదని, త్వరలోనే కలుస్తానని చెప్పారు.

## హరిత ఇంధనానికి పెరుగుతున్న డిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ఒకటిగా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో తెలంగాణ గరిష్ఠ విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుందన్నారు. 2023-24లో 15,623 మెగావాట్లు, 2027-28లో 20,968 మెగావాట్లు, 2034-35లో 31,809 మెగావాట్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నామన్నారు. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ - 2024పై వచ్చే నెల 3న హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ లో వాటాదారుల సమావేశం నిర్వహిస్తున్నామని భట్టి తెలిపారు.

## కెనడా కాలేజీలపై ఈడీ దర్యాప్తు


(మొదటి పేజీ తరువాయి)

దాటడానికి ప్రయత్నించింది. అక్కడ చలి తీవ్రతకు తట్టుకోలేక వారంతా మృత్యువాత పడ్డారు. ఈ కేసులో భవేశ్ అశోక్‌భాయ్ పటేల్‌తో పాటు మరికొందరిపై మనీలాండరింగ్ చట్టం కింద ఈడీ కేసు నమోదు చేసింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా ముంబై, నాగ్‌పూర్, గాంధీనగర్, వడోదరల్లోని ఎనిమిది ప్రాంతాల్లో ఈ నెల 10, 19 తేదీల్లో అధికారులు సోదాలు నిర్వహించారు. కెనడియన్ కాలేజీల్లో అడ్మిషన్ల నెపంతో నిందితులు మానవ అక్రమ రవాణాకు పాల్పడే సంస్థలతో చేతులు కలిపి, భారతీయులను కుట్రపూరితంగా దేశ సరిహద్దులు దాటిస్తున్నారని, ఆ తర్వాత కెనడా మీదుగా అక్రమంగా అమెరికాకు తరలిస్తున్నారని వెల్లడించారు. వీరిలో ఒక్కొక్కరి నుంచి రూ.55లక్షల నుంచి రూ. 65లక్షల వరకూ వసూలు చేస్తున్నారని ఈడీ పేర్కొంది. ముందుగా వీరికి కెనడియన్ స్టూడెంట్ వీసా మంజూరు చేస్తారని, వారు ఆ దేశానికి వెళ్లిన తర్వాత అక్కడి కాలేజీలో చేరకుండా సరిహద్దులు దాటి చట్ట విరుద్ధంగా అమెరికాలోకి పోతున్నారని తెలిపింది. విదేశీ వర్సిటీల్లో భారతీయ విద్యార్థులకు అడ్మిషన్లు ఇప్పించడానికి ముంబై, నాగపూర్‌ల్లో రెండు సంస్థలు కమీషన్ ప్రాతిపదికన పనిచేస్తున్నట్లు గుర్తించారు. ఈ వ్యవహారంలో వారి ప్రమేయంపై దర్యాప్తు చేస్తున్నామని ఈడీ తెలిపింది.










# ముదిరాజులు ఐక్యంగా ఉండాలి

## ముదిరాజుల ఆత్మీయ సమ్మేళన పరిచయ వేదికలో బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్

గండిపేట్, (వార్త వేదిక సూర్య) : ముదిరాజుల సంక్షేమానికి తన వంతు చొరవ చూపుతానని రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం పనిచేయాలని సూచించారు. బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో చౌడమ్మ దేవాలయంలో ముదిరాజుల ఆత్మీయ సమ్మేళన పరిచయ వేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముదిరాజుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అందుకే సీఎం రేవంత్ రెడ్డి చొరవతో ముదిరాజులకు సొంతంగా కార్పొరేషన్ ను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఈ మేరకు ముదిరాజుల సంక్షేమానికి తనవంతుగా పని చేస్తానని అందరూ ఐక్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఘనంగా భారతరత్న అటల్ బిహార్ వాజ్పేయి జయంతి ఉత్సవాలు

మొయినాబాద్, డిసెంబర్ 25 (వార్తా వేదిక సూర్య): భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహార్ వాజ్పేయి జయంతి ఉత్సవాన్ని బీజేపీ నాయకులు భాస్కర ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని అమ్డపూర్ చౌరస్తాలో గల భాస్కర ఆసుపత్రిలో మాజీ ప్రధాని అటల్ బిహర్ వాజ్పేయి జన్మదినాన్ని పురస్కరించుకోని రోగులకు పండ్లు పంపిణి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు శ్రీరామ్ నగర్ ప్రభాకర్రెడ్డి, మోర నర్సింహ్మారెడ్డి, గున్నల గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొని రోగులకు పండ్లు పంపిణి చేశారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై భారత రత్న, మాజీ ప్రధాని అటల్ బిహార్ వాజ్పేయి చేసిన సేవలు దేశానికి మరచిపోలేనివని భారతదేశానికి ఒక మహెూన్నత వ్యక్తి ఉద్భవించిన రోజు మహెూన్నత వ్యక్తి పోతూ పోతూ ఓ మహా శక్తిని స్థాపించి పోయారు అదే భారతీయ జనతా పార్టీ ఈరోజు అది మొలకై మహా వృక్షం అయింది.



దేశాన్ని ఎలా రక్షించుకోవాలి, ధర్మాన్ని ఎలా కాపాడుకోవాలో ఆరోజే,అయోధ్య శ్రీరామ మందిరం కోసం తనకంటూ ఓ ముద్ర వేసుకున్న మహ నీయుడు మహానుభావుడు దేశం కోసం తన జీవితాన్నే అర్పించిన గొప్ప ఋషి వారికి ఇదే మా శతకోటి వందనాలు భారత దేశంలో అందరి సమానత్వంతో కూడిన ప్రజాపాలనను నిర్వహించి భారత రత్న బిరుదు పొందారని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గున్నాల గోపాల్ రెడ్డి మోర నర్సింహ్మారెడ్డి, మంచిరేవుల శ్రీరాములు ముదిరాజ్,శ్రీనివాస్,, దర్గా నరేందర్, దర్గా మహేందర్, మోర నర్సింహ్మారెడ్డి, ఈసంపల్లి సహదేవ్ గౌడ్ ,,సంగేరి, మల్లేష్, శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, సుదింద్ర, రాజు మల్లేష్, మాధవరెడ్డి, లక్ష్మీపతిరాయాదవ్, అశోక్ యాదవ్ రాజిరెడ్డి, మహేందర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగిలో ఘనంగా మాజీ ప్రధాని వాజ్పేయి జయంతి వేడుకలు

గండిపేట్, డిసెంబర్ 25 (వార్తా వేదిక సూర్య): అటల్ బిహారీ వాజ్పేయి దేశ ప్రధానిగా తీసుకున్న నిర్ణయాలే నేటికీ కొనసాగుతున్నాయని రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం వాజ్పేయి జయంతిని పురస్కరించుకొని నార్సింగ్ మున్సిపాలిటీ అధ్యక్షులు చిక్కిరి బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ మేరకు మున్సిపల్ సిబ్బందికి దుప్పట్లను పంపిణీ చేసి, స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రజలకు అభివృద్ధిని చేరువ చేసిన గొప్ప ప్రధాని వాజ్పేయి అని గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు బిజెపి బలోపేతానికి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, కార్యవర్గ సభ్యులు మండే నాగేష్, బుచ్చిరెడ్డి, కౌకుంట్ల ప్రభాకర్, రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి ఆలూరి జైపాల్ రెడ్డి, నార్సింగ్ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు డి నాగేష్, డి శ్రీనివాస్,



బండమీది కిరణ్, నార్సింగ్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి జి శివరాజ్, నార్సింగ్ మున్సిపాలిటీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు మద్దూరి అనిల్ కుమార్, నార్సింగ్ మున్సిపాలిటీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఎస్ శేఖర్ అప్ప, రాజేందర్ రెడ్డి, రాజ్, కిరణ్, కుమ్మరి చిన్నప్ప, అరవింద్, రవి, కృష్ణ గౌడ్, సాయి, కిరణ్, వెంకటేష్, గణేష్, చంద్ర మౌళి, కార్తీక్, డికృష్ణ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మహేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పార్టీ శ్రేణులు

గండిపేట్, డిసెంబర్ 25 (వార్తా వేదిక సూర్య): భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకుడు మహేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని బిఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు సీతారాం దూళిపాల అన్నారు. బుధవారం మహేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీ పరిధిలోని ఆయన నివాసంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మహేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీతారాం దూళిపాల మాట్లాడుతూ.. మహేష్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పార్టీ తరపున నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. ఆయన ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజాభిప్రాయ సేకరణను ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ పాల్గొంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుంభగల ధనరాజ్, మహిళా అధ్యక్షురాలు రూప రెడ్డి, గుట్ట మీది



నరేందర్,మల్యాద్రి నాయుడు, ఉపేందర్ నాథ్ రెడ్డి, సంఘం శ్రీకాంత్, గుట్ట మీది రాఘవేందర్, రాజేంద్రప్రసాద్, షేక్ ఆరిఫ్, బొడ్డు శ్రీధర్, ఆరిఫ్ మహమ్మద్, టైగర్ రేఖ, రమణారెడ్డి, సుమ, అనూష, బిందు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాజ్పేయి జయంతి వేడుకలు

## - పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి

గండిపేట్, (వార్త వేదిక సూర్య) : దేశ ప్రధానిగా దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి వేసిన ముద్ర మరువలేనిదని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ కాటేదాన్ బిజెపి కార్యాలయంలో వాజ్పేయి జయంతి వేడుకలను నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులు వాజ్పేయి దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. వాజ్పేయి ప్రధానిగా ఉన్న సమయంలో దేశంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఆయన సారథ్యంలో దేశం అభివృద్ధిలో దూసుకుపోయిందని వివరించారు. ఇదే స్ఫూర్తితో ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బుచ్చిరెడ్డి, వెంకటరమణ గుప్తా, నవారు మురళీధర్ రెడ్డి, తలారి చిన్న, ఎన్ జగన్, వల్లూరి శ్రీనివాస్, ఎల్.వి.రెడ్డి, ఎన్ను శంకర్ రెడ్డి, మోహన్, అనిల్ రెడ్డి, నందు, కిరణ్,చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.






# మణికంఠ హిల్స్‌లో ఈ నెల 27న అయ్యప్ప స్వామి మహా పడిపూజ

గండిపేట్, (వార్త వేదిక సూర్య) : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ మణికంఠ హిల్స్ టీఎన్జీవోస్ కాలనీలో అయ్యప్ప స్వామి సేవాసమితి ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 27వ తేదీన అయ్యప్పస్వామి మహా పడిపూజను కనుల పండుగగా నిర్వహించనున్నట్లు వివరించారు. అందులో భాగంగా ఉదయం ఐదున్నర గంటలకు గణపతి హెూమం, 7 గంటలకు అయ్యప్ప స్వామి అభిషేకాలు, సాయంత్రం 6 గంటలకు పడిపూజ, రాత్రి 8.45 గంటలకు పరిహారతి, రాత్రి 9 గంటలకు పుష్పాభిషేకం, బస్మాభిషేకం చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమానికి అయ్యప్ప స్వామి మాలదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా పడిపూజను విజయవంతం చేయాలని కోరారు.

# దుర్గా నగర్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి

గండిపేట్, డిసెంబర్ 25 (వార్తా వేదిక సూర్య): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని దుర్గా నగర్ ఏలోహీం గ్రేస్ గాస్పల్ చర్చ్ లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల



శ్రీనివాస్ రెడ్డి హాజరై క్రైస్తవ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. క్రైస్తవ సోదరులు క్రిస్మస్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. తాను క్రైస్తవ సోదరులతో కలిసి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ శ్రీకాంత్, పాస్టర్ పాల్ దేవరాజ్, కస్తూరి ప్రసన్న, సోలమన్ అండ్ ఫ్యామిలీ రాజేష్, దివాకర్, జానీ, విష్ణు, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రార్థన మందిరాల వద్ద ప్రత్యేకంగా పారిశుధ్య నిర్వహణ

## - కమిషనర్ శరత్చంద్ర

గండిపేట్, డిసెంబర్ 25 (వార్తా వేదిక సూర్య): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర అన్నారు. బుధవారం కార్పొరేషన్ పరిధిలోని పలు చర్చిల వద్ద పారిశుధ్య పనులను నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు పారిశు



ధ్య పనులను చేపట్టాలని ఏవైనా ఇబ్బందులు తలెత్తితే అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు యాదగిరి, తౌఫిక్ రాము తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగ్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## - పాల్గొన్న కౌన్సిలర్ ఉషారాణి

గండిపేట్, (వార్త వేదిక సూర్య) : క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని నార్సింగి మున్సిపాలిటీ 17వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. బుధవారం క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని మున్సిపాలిటీ పరిధిలోని కల్వరి కృప సన్నిధిలో క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ ఉషారాణి, పాస్టర్ ప్రసాద్ మమతతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ.. యేసు క్రీస్తు ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రపంచ శాంతి దూత అయిన జీసస్ విశ్వ మానవాళి శ్రేయస్సుకు కృషి చేశారని గుర్తు చేశారు. ప్రజల కోసం ప్రార్థిస్తూ మంచి మంచి సలహాలు ఇస్తూ దేవుని దగ్గరగా నడిపించడానికి లెక్క లేనన్ని గంటలు ఈ సమాజంపై వారు



చూపిస్తున్న ప్రేమ వెలకట్టలేనిదని అన్నారు. ఈ సంఘం కోసం వారు చేసే త్యాగాలు, సహాయం, విశ్వాసం మరువలేనిదని కౌన్సిలర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

## చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ విజిలెన్స్ కమిటీ మెంబర్ పానుగోతూ బాలు నాయక్

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 25(వార్తా వేదిక సూర్య):** మునుగోదునియోజకవర్గ సస్యశ్యామలంగా ఉండాలంటే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి మంత్రివర్గంలో స్థానం కల్పించి బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనునిత్యం పనిచేస్తున్న రాజ్ గోపాల్ రెడ్డి గారికి మంత్రి పదవి ఇవ్వాలని చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ విజిలెన్స్ నెంబర్ పానుగోత్ బాలు నాయక్ విలేకరుల సమావేశంలో తెలిపారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన నిలిచి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మనిషిగా అందుబాటులో ఉండి అనునిత్యం పనిచేస్తున్న కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి అమ్మవారి పేరు మీద సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది నిరుపేదలకు ఇండ్లు నిర్మించి లేదా మధ్యతరగతి విద్యార్థులకు చేయించనిస్తూ వృద్ధులకు వికలాంగులకు దుప్పట్లో పంపిణీ చేస్తూ కరోనా సమయంలో నియోజకవర్గ ప్రజలందరికీ నిత్యవసర వస్తువుల సరుకుల పంపిణీ కార్యక్రమం చేసిన ఘనత కేవలం కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి దక్కిందని అన్నారు.

రాష్ట్రంలోనే అత్యధిక భారీ మెజార్టీతో మునుగోడు నియోజక వర్గ ప్రజలు ఆశీర్వదించి మూడుసార్లు శాసనసభ్యునిగా ఎన్నికైనందుకు రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు గట్టుప్పల్ ప్రత్యేక మండలం గా ఏర్పాటు చేయడంలో ప్రత్యేకమైన దృష్టి పెట్టి అనేక పోరాటాలు నిర్వహించి గట్టుపల్ మండలాన్నిగా ఏర్పాటు చేసిన సందర్భంగా గట్టుప్పల



మండల ప్రజలు సంతోషంతో వర్షినియంగా ప్రజలు ఉన్నారని అన్నారు చౌటుప్పల్ మండలంలోని విష కాలుష్యం వల్ల వివిధ కంపెనీల నుండి వచ్చే దుర్వాసనను అరికట్టేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకున్న మొట్టమొదటి వ్యక్తి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అని అన్నారు

చండూరు మండలంలోని బీడు భూముల సాగు కోసం నక్కల గంటి ఎత్తిపోత పథకాల కోసం ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటూ అసెంబ్లీ సమావేశంలో ఎన్నోసార్లు చర్చించినారు శివన్నగూడెం ప్రాజెక్టును లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పూర్తి చేసినట్లయితే మునుగోడు నియోజకవర్గంలోని గ్రామాలు తాగునీరు కోసం ప్రయత్నిస్తున్నటు వంటి మొట్టమొదటి వ్యక్తి రాజ్ గోపాల్ రెడ్డి అని అన్నారు మునుగోడు మర్రిగూడెం గట్టుప్పల నారాయణపురం చౌటుప్పల నాంపల్లి చండూరు ప్రజలు సాగునీరు కోసం రైతులు కూలీలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు

మూసి నీళ్ల. పరిరక్షణ కోసం చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాలకు మూసి నీటిని అందించే విధంగా చర్యలు తీసుకున్నటు వంటి వ్యక్తి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు

మల్కాపురం నుండి డబల్ రోడ్డు నిర్మాణం చేయాలని అల్లా పురం ఏనగంటి తండా వెంకం బాయి తండా నారాయణపూర్ కు ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు హైదరాబాదుకు వెళ్లడానికి సులువైన మార్గమని ఈ రోడ్డు వేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు రాష్ట్రంలోనే మునుగోడు నియోజకవర్గంలోని బెల్టు షాపులను ఎత్తివేసిన చరిత్ర రాజ్ గోపాల్ రెడ్డి కుందన్నారు

ఎంతోమంది బెల్టు షాపుల ద్వారా ప్రాణాలు పోతుంటే చూసి వెంటనే బెల్టు షాపులు రద్దు చేయాలని నిర్ణయం తీసుకుని ప్రజలలో మంచి మార్గాన్ని సూచించినటువంటి వ్యక్తి. మద్యానికి బానిస కాకుండా మంచి మార్గాన్ని ఎంచుకుని విధంగా ప్రయత్నం చూపిస్తున్నటువంటి వ్యక్తి మునుగోడు నియోజకవర్గం నుండి మంత్రి పదవి ఇవ్వాలని బాలు నాయక్ అన్నారు.

# సిపిఐ భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

**సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 25(వార్తా వేదిక సూర్య):** భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు వసంతాలను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాలలో వాల్ రైటింగ్‌తో పాటు ఊరూరున ఎర్రజెండాలతో ముస్తాబయి నేడు భారీ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతుంది . నాటి తెలంగాణ సాయుధ పోరాటాలతోనే ఎట్టి చాకిరి విముక్తి కోసం ఎంతోమంది ప్రాణాలను సైతం ప్రాణంగా పెట్టి పోరాటాలు నిర్వహించారు నేడు ప్రజలు స్వేచ్ఛతో సమానత్వంతో జీవిస్తున్నారంటే కమ్యూనిస్టు పోరాటాల ఫలితంగానే అందరికీ సమానత్వం సమన్వయం తో ప్రజలు దీవిస్తున్నారు

నక్కల గండి ఎత్తిపోత పథకాలను కరువు పీడిత ప్రాంతాలకు నీళ్లను మళ్లించే విధంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఎనలేని పోరాటాలు నిర్వహించడం ద్వారా జిల్లాలలో సాగునీరు తాగునీరు కోసం అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ ఉంది 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 30న జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చి భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని వార్త కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమానికి జాతీయ నాయకులు రాష్ట్ర స్థాయి నాయకులు జిల్లా స్థాయి నాయకులు పాల్గొంటున్న సందర్భంగా ప్రతి ఒక్క కార్యకర్త కంకణబద్ధలై పోరాట వారసత్వాన్ని



పునిపుచ్చుకొని జయప్రదం చేయాల్సిందిగా బాట కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేస్తుంది. నారాయణపూర్ మండల కేంద్రంలోని పుర వీధుల గుండా ఎర్ర తోరణాలతో ఎర్రజెండాలతో ముస్తాబయింది నేడు నారాయణపురం మండల కేంద్రంలోని కామ్రేడ్ పల్ల లక్ష్మారెడ్డి స్తూపం నుండి భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు సానుభూతులు పరులు మేధావులు విద్యార్థులు మహిళలు యువకులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేస్తుంది. రాచకొండలో ఆరు టీఎంసీల ప్రాజెక్టు నిర్మించినట్లయితే మండలంలోని పలు గ్రామాలలో కరువు పీడిత ప్రాంతమైన గ్రామాలకు సురక్షితమైనటువంటి మంచినీరు అందించినట్లయితే బీడువారైన భూములను పంట పొలాలతో పచ్చని పైరుతో సాగు చేసుకోవడం జరుగుతుందని దీనిని ప్రభుత్వం గుర్తించి వెంటనే రాచకొండలో ప్రాజెక్టు నిర్మించాలని కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేస్తుంది రాష్ట్రంలో బీడు భూముల కోసం అనేక పోరాటాలు నిర్వహించి బడుగు బలహీన వర్గాల ప్రజలకు భూములు పంచిన చరిత్ర కేవలం కమ్యూనిస్టు పార్టీకి దక్కింది

గూడు గూడు లేని పేద ప్రజలకు అండగా నిలిచి ఎంతో మందికి ఇంటి స్థలాలను పంపిణీ చేసి ఇళ్ల నిర్మాణం కోసం పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించిన చరిత్ర కేవలం కమ్యూనిస్టు పార్టీకి ఉంది పేద ప్రజల పక్షాన నిలిచి అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇండ్ల స్థలాలు ఇప్పించిన చరిత్ర కేవలం కమ్యూనిస్టు పార్టీకే ఉంది.

# అంగన్వాడీల బాలామృతంలో అవినీతి నలుగురు టీచర్లను తాత్కాలికంగా సస్పెండ్



## - కలెక్టర్ ఆదేశాలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్తా వేదిక సూర్య):** ఈనెల 10న భువనగిరి పట్టణంలో పశువుల పాకలో బాలా మృతం ఉన్నట్లు సమాచారం మేరకు యెస్.ఓ.టి పోలీసులు చీమల నరేశ్ యొక్క పశువుల పాక నుండి (9 ) బస్తాల బాలామృతం( 180 కేజీలు) స్వాధీనం చేసుకున్నారు. చీమల నరేశ్ ని విచారించగా బలామృతము మోత్కూర్‌కు చెందిన బీసు ప్రశాంత్ (బాలామృతం పంపిణీ దారుడు) దగ్గర తీసుకున్నట్లుగా పోలీసులకు తెలిపాడు. అనంతరము మోత్కూర్ పోలీసులు ప్రశాంత్ ఇంటి దగ్గరికి వెళ్ళి చూడగా ఇంటిలో 100 కేజీలు బలామృతము,48 లీటర్ల పాలు దొరికినవి. ఇట్టి విషయాన్ని యెస్.ఓ.టి పోలీసులు జిల్లా సంక్షేమ అధికారికి సమాచారం ఇవ్వగా. వెంటనే స్పంధించి విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. భువనగిరి ప్రాజెక్టు సీడీపీవో అట్టి వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. వారిద్దరిని విచారించగా పట్టుబడిన బాలామృతం 4 అంగన్వాడీ కేంద్రాలయిన ఆలేర్ ప్రాజెక్టు కు చెందిన 1)మంతపురి, 2) పుట్టగూడెం 3) యాదగిరిగుట్ట–III మరియు 4) మోత్కూర్ ప్రాజెక్ట్ కు చెందిన మోత్కూర్–VIIవ అంగన్వాడీ కేంద్రాల సంబదించినదిగా విచారణలో వివరాలను వెల్లడించారు. జిల్లా కలెక్టర్ గారి ఆధేశాల మేరకు.అధనపు కలెక్టర్ ఆద్వర్యము లో ఎంక్వయిరీ నిర్వహించమని ఆదేశించగా సీడీపీవో మోత్కూర్ ఆలేర్ (4) అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి రికార్డులనుపరిశీలించగా పోషకాహార పంపిణీలో విషయములో లబ్దిదారులకు పోషకాహార పంపిణీ జరకగకుండానే ఆన్లైన్‌లో మాత్రము ఖర్చు చేసినట్లుగా చూపించడం జరిగినది. కావున పోషకాహార పంపిణీలో అవకతవకలు జరిగినట్లుగా భావించి విచారణ నివేదికల ఆధారముగా, సంభందిత అంగన్వాడీ కేంద్రాల టీచర్లను తాత్కాలికముగా విధుల నుండి సస్పెండ్ చేస్తూ విచారణకు ఆదేశించారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు యేల్లంల సంజీవరెడ్డి

**మోటకొండూరు,డిసెంబర్ 25(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మాటూర్ గ్రామంలోని చర్చిలో క్రిస్మస్ వేడుకలో పాల్గొని కేక్ కట్ చెసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలేరు నియోజకవర్గ సీనియర్ నాయకులు యేల్లంల సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో మాటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అనంతుల లక్ష్మారెడ్డి, యాదాద్రి భువన గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి నెమ్మని సుబ్రహ్మణ్యం, మాటూర్ గ్రామ మాజీ సర్పంచ్ జెన్నె సిద్ధులు, చర్చి పాస్టర్ తదితరులు పాల్గొన్నారు.



# టీఎస్‌యుటీఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

**ఆత్మకూర్(యం)డిసెంబర్ 25(వార్తా వేదిక సూర్య):** మండలంలో వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేసి, ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను నూతనంగా విధులలో చేరిన ఉపాధ్యాయులను టీ స్ యు టీ ఫ్ ఆత్మకూర్(యం) మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను పూలదండ శాలువా, మెమొంటో లతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య, ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు, మాట్లాడుతూ ఉపాధ్యాయులు వారి వారి పాఠశాలల్లో పనిచేసిన తీరును అభినందించారు.ప్రతి ఒక్క పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం సీపిస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ హెల్త్ కార్డులను ఇవ్వాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి వెంటనే విధులలో చేరే విధంగా చూడాలని, పెండింగ్లో ఉన్న డిఎలను వెంటనే విడుదల చేయాలని, పిఆర్సి నివేదికను తెప్పించుకొని వెంటనే పిఆర్సిని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ ఆత్మకూర్(యం) మండల శాఖ మా యొక్క సేవలను గుర్తించి, సన్మానించినందుకు ఆత్మకూర్(యం) మండల శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఇకముందు కూడా రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తామని



అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు దొడ్డి స్వామి, కొనతం శ్రీనివాస్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జూకంటి కరుణాకర్, ఫ్ డబ్లు ఫ్ రాష్ట్ర కౌన్సిలర్ దర్శనం వెంకన్న, జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్ దొడ్డి రవి, మండల అధ్యక్షులు అరూరు ఎల్లయ్య, ఉపాధ్యక్షులు వెలిమినేటి సోమయ్య, కోశాధికారి గడ్డమీద శ్రీను, సీనియర్ నాయకులు కట్టా రమేష్, మిర్యాల దామోదర్, దడిపెల్లి వెంకన్న, తౌర్ర ఉప్పాలయ్య, ఉపాధ్యాయులు చింతాజు శ్రవణ్ కుమార్, పాము సునీత, సురకంటి అనిత, ముత్యం అశోక్, కప్పల రవి, గనగాని సత్తయ్య, బొడిగె బిక్షం, దొడ్డి సునీత, సృజన, అన్నపురి కోటేష్, జెల్ల నరహరి, పులిగిల్ల నర్సయ్య, జోరుక మల్లేష్, మోత్కూరు కృష్ణ, జోగు ఆనంద్, రాచకొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.







# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణం నేడే

**సంస్థాన్ నారాయణపూరం, డిసెంబర్ 25(వార్తా వేదిక సూర్య):** మండలంలోని రాచకొండలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి 5వ వార్షిక కళ్యానోత్సవం 26 వ తేది గురు వారం నాడు జరిగే కళ్యాణానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారికి ఆహ్వాన పత్రిక అందజేసిన రాచప్ప సమితి కమిటీ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, వట్టికోటి శేఖర్, రాజప్ప సమితి అధ్యక్షులు, బద్దుల కృష్ణ కుమార్ యాదవ్, రాజప్ప సమితి ప్రధాన కార్యదర్శి సూర పెల్లి వెంకటేష్, కేశెట్టి దశరథ, నిమ్మల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 25(వార్తా వేదిక సూర్య):** సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి చిలివేరు అంజయ్య అరుణగార్ల దంపతుల కుమారుడు చిలువేరు మల్లికార్జున్– రాజేశ్వరిల వివాహ నిశ్చితార్థ వేడుకకు మును



గోడులోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో హాజరై శుభాకాంక్షలు తెలిపిన నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ యొక్క కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు విలేకరులు,బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# మృతిరాలు కుటుంబానికి ఆర్థిక సహకారం

**ఆత్మకూరు(యం), డిసెంబర్ 25(వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలో ని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎల్లబోయిన మల్లమ్మ ఈ రోజు అనారోగ్యంతో మరణించడం జరిగింది వారి కుటుంబానికి కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత బి ఆర్ స్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో



5000? రూపాయలు ఆర్థిక సహాయాన్ని గ్రామ తాజా మాజీ సర్పంచ్ శ్రీమతి గనగాని మాధవి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగుల యయాతి రాజు యాదవ్, బి ఆర్ స్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగుల యాదగిరి యాదవ్, గౌడ్ సంఘం అధ్యక్షులు మక్తల నర్సయ్య గౌడ్, యాదవ సంఘం అధ్యక్షులు నాగుల జనార్దన్ యాదవ్, బి ఆర్ స్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కోల రమేష్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు ఇంద్రాల రాజయ్య,మరియు,కోలఐలయ్య,మక్తల స్వామి గౌడ్, ఎర్ర సంపత్ రెడ్డి, ఎల్లబోయిన గోపాల్, కడకంచి బీరయ్య, ఎల్ల బోయిన ఎల్లయ్య, కోల ముత్యం గౌడ్, కన్నెబోయిన ఐలయ్య, జక్కు సంపత్ రెడ్డి, కొల కృష్ణ గౌడ్, దొంతి యాదయ్య ముదిరాజ్, కొలిచెలి బిక్షం, ఎర్ర సురేందర్ రెడ్డి, రంగు సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్

**రామన్నపేట,డిసెంబర్ 25(వార్తా వేదిక సూర్య):** వలిగొండ మండల కేంద్రమునకు చెందిన గొలుసుల కొమరయ్య చాలా రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు .సమాచారం తెలిసిన వెంటనే, మృతుని కుటుంబ సభ్యులకి, AJR ఫౌండేషన్ ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో రూ.5000 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వలిగొండ ప్రముఖులు , టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.








## వివిధ పార్టీల నుండి టిఆర్ఎస్‌లోకి చేరిక

**చౌటుప్పల్ డిసెంబర్ 25 వార్తా వేదిక సూర్య:**
చౌటుప్పల్ మండలంలోని ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు బుధవారం బి ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బిజెపి మరియు కాంగ్రెస్ పార్టీల నుండి బి ఆర్ఎస్ పార్టీలో మండల శాఖ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ సమక్షంలో దాసరి రామచంద్రం బీజెపి నుండి ,వర్ధం రాజు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నం లావణ్య మల్లేశం,గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తుల సింహాద్రి,యూత్ కమిటీ అధ్యక్షుడు యముడాల సాయికృష్ణ,మండల ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు,కార్మిక శాఖ ఉపాధ్యక్షులు ఎల్లంకి శ్రీనివాస్,మాజీ అధ్యక్షుడు ముప్పిడి నరేందర్ గౌడ్,మాజీ వార్డ్ మెంబర్లు జంగం నవీన్, పిసాటి బాలమని రాంరెడ్డి,ప్రధాన కార్యదర్శి సామిడి బుచ్చిరెడ్డి. ఉపాధ్యక్షుడు శంకర్ గౌడ్, కోశాధికారి రాఘవేంద్ర చారి, యూత్ మాజీ అధ్యక్షులు గుడ్డేటి శ్రీకాంత్,జంగం సాయికిరణ్,సీనియర్ నాయకులు యమడాల మల్లేశం ,శంకర్ , ఎంగాలి రవీందర్ రెడ్డి,చిన్నం శ్రవణ్,బొనకుర్తి శ్రీనివాస్, పిశాటి మనోహర్,సామిడి బాల్ రెడ్డి,గుర్రం నరసింహ, దాసరి లింగయ్య,యూత్ కార్యదర్శులు సామిడి నరేందర్ రెడ్డి , చెరుకు శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పేయి జయంతి వేడుకలు

**చౌటుప్పల్, డిసెంబర్ 25(వార్తా వేదిక సూర్య):**
భారతీయ జనతా పార్టీ ప్రథమ అధ్యక్షుడు, సుపరిపాలన యోధుడు, కవి, మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి శత జయంతి ఉత్సవాలను బుధవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మున్సిపల్, మండల శాఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ



సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వర్తమాన రాజకీయాలకు దిశా నిర్దేశం చేసినటువంటి మహానాయకుడు వాజ్ పేయి అని, దేశానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమణగుని శంకర్, నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేష్, ముత్యాల భూపాలరెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్, దాసోజు బిక్షమాచారి, ఉడుగు వెంకటేశం గౌడ్, ఆలె చిరంజీవి, కైరం కొండ అశోక్, కట్ట కృష్ణ, దిండు భాస్కర్, ఉష్కాగుల నాగరాజు, మిరియాల రవి, కడవేరు పాండు బడుగు కృష్ణ, బాతరాజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వాముల సన్నిధానం భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు యేల్లంల సంజీవరెడ్డి

**మోటకొండూరు, డిసెంబర్ 25(వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని చాడ గ్రామంలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం, అయ్యప్పస్వాముల సన్నిధానం భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలేరు నియోజకవర్గ సీనియర్ యేల్లంల



సంజీవరెడ్డి .ఈ కార్యక్రమంలో చాడ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి నెమ్మని సుబ్రహ్మణ్యం, మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పబ్బతి జయంత్ రెడ్డి,మరియు చాడ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జేట్ట మహేందర్,గుర్రాల అంజయ్య, మనీష్,చాడ సన్నిధాన స్వాములు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలు

**మోటకొండూరు/వార్తా వేదిక సూర్య:** భారతీయ జనతా పార్టీ మోటకొండూరు మండల ఉపాధ్యక్షులు మల్గ అశోక్ ఆధ్వర్యంలో శ్రీ అటల్ బిహారీ వాజ్ పేయి" జయంతి సందర్భంగా మోటకొండూరు మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పిసరి తిరుమలరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆలేటి నాగరాజు, మండల కోశాధికారి బాల్ద నరసింహులు, యువ మోర్చా అధ్యక్షులు భూమండ్ల సతీష్, ప్రధాన కార్యదర్శి గాజుల బంగారి, మండల సోషల్ మీడియా కన్వీనర్ శనిగారం ప్రదీప్, బూత్ అధ్యక్షులు రేగు ఉపేందర్, జీవిలికపల్లి శ్రీనివాస్, భూమండ్ల మురళి, తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ బస్ స్టాండ్‌లో 14 కిలోల గంజాయి స్వాధీనం

### - ముగ్గురు నిందితుల అరెస్ట్

**చౌటుప్పల్, డిసెంబర్ 25(వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ ఆర్టీసీ బస్ స్టేషన్ లో మంగళవారం రాత్రి చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ ఆధ్వర్యంలో ముగ్గురు అనుమానితులను పోలీసులు పట్టుకొని వారి నుంచి బ్యాగులలో అక్రమంగా తరలిస్తున్న 14 కిలోల ఎండు గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనకాపల్లి కి చెందిన 1. చెల్లూరి నాగవేంకట కృష్ణవేణి అలియాస్ దేవి / శ్రీదేవి, 2. అడ్డురి ప్రసాద్, 3. కిమిడి ప్రశాంత్ లు విశాఖపట్నం కు చెందిన ముతేమ్ ప్రసాద్ వద్ద 14 కిలోల నిషేధిత గంజాయిని కొనుగోలు



చేసి దానిని రెండు కిలోల ప్యాకెట్లుగా తయారు చేసి బ్యాగులలో పెట్టుకొని హైదరాబాదు లోని త్రీభువన్ గోపాల్ రివార్ కు అమ్మేందుకు వెళ్తూ చౌటుప్పల్ బస్టాండ్ లో ఉండగా నమ్మదగిన



సమాచారం మేరకు బస్టాండ్ లో తనిఖీ చేసి వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి గంజాయి ప్యాకెట్లను, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లుగా ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపారు.





బాలకృష్ణ గురుస్వామికి మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు, స్వాములు

# గో మహా పాదయాత్రకు ఘన స్వాగతం

**చౌటుప్పల్, డిసెంబర్ 25(వార్తా వేదిక సూర్య):**
కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు గో మహా పాదయాత్రలో భాగంగా దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాలు, 6900 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ బుధవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి గోమాతతో వచ్చిన బాలకృష్ణ గురుస్వామికి బిజెపి మున్సిపల్, మండల కమిటీల ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా స్వాగతం పలుకగా, స్థానిక సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు ఘనంగా స్వాగతం పలికి పాదయాత్రలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వివిధ హిందూ సంఘాలు, గోమాత సంఘాలు, వివిధ పార్టీల నాయకులు, అయ్యప్ప స్వాములు, మహిళలు మంగళహారతులతో గోమాత కు బాలకృష్ణ స్వామి కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాలకృష్ణ గురుస్వామి మాట్లాడుతూ ఈ గోరక్ష మహా పాదయాత్ర ముఖ్య ఉద్దేశం దేశవాళీ గోవులను, ఎడ్లను కాపాడాలని, గో ఉత్పత్తులను వాడి గో ఆధారిత వ్యవసాయం చేసి ఈ మట్టిని, మనం నివసిస్తున్న భూమిని, పర్యావరణాన్ని కాపాడి, సమాజంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యకరంగా జీవించే విధంగా వైజ్ఞానిక పరంగా గోసంతతి వల్ల కలిగే ప్రయోజనాలు ఊరూరా చాటిచెబుతూ గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని, అన్ని జాతులు, అన్ని కులాలు, అన్ని మతాలు, అన్ని పార్టీలు, రాజకీయ నాయకులకు విజ్ఞప్తి చేస్తూ దేశ ప్రజలందరూ బాగుండాలని చేస్తున్న ఈ మహా యజ్ఞానికి సహకరిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఆవు పాలు, పెరుగు, నెయ్యి, గో మూత్రం, పేడ, గోమయ్యము వీటిని పంచగవ్యాలంటారని, అవి పౌష్టిక ఆహారాలే కాక అద్భుతంగా పనిచేసే దివ్య ఔషధాలని, అమృత తూల్యము, పరమ పవిత్రం పంచగవ్య చికిత్సల ద్వారా ఎన్నో రకాల భయంకరమైన రోగాలు కూడా అతి సులభంగా తగ్గిపోతున్నాయని, గోవులను రక్షించాలని, గో సేవ చేయాలనుకునే ప్రతి ఒక్కరు స్వచ్ఛమైన దేశవాళి ఆవుపాలు, పెరుగు, నెయ్యి, గో ఉత్పత్తులతో వ్యవసాయం చేసి, ఈ భూమిని పర్యావరణాన్ని కాపాడుకుందామని తెలిపారు.

వేరువేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమాలలో బిజెపి నాయకులు రమణగోని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేష్, ముత్యాల భూపాలరెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్, దాసోజు బిక్షమాచారి, ఉడుగు వెంకటేశం, ఆలె చిరంజీవి, కైరంకొండ అశోక్, కట్ట కృష్ణ, దిండు భాస్కర్, ఉష్కాగుల నాగరాజు, కడవేరు పాండు, అయ్యప్ప గురు స్వాములు కామిశెట్టి భాస్కర్, తూర్పాటి శంకర్, కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, రాపోలు విగ్నేష్, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, అంతటి రాము, పెద్దగోని రమేష్, కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్, సుర్వి నరసింహా, మొగుదాల రమేష్, బొడిగె బాలకృష్ణ, చెరుకు లింగస్వామి, కామిశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం, మునుకుంట్ల సత్యనారాయణ, సుక్క సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.







# శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయంలో అన్నప్రసాద వితరణ

### దేశంలో శిథిలావస్థలో ఉన్న దేవాలయాలను పునరుద్ధరించాలి

**చౌటుప్పల్, డిసెంబర్ 25(వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీఅయ్యప్ప దేవాలయంలో బుధవారం అన్నప్రసాద వితరణను ట్రినిటీ పాఠశాల యాజమాన్యం KVB కృష్ణారావు, కావ్య ఉజ్జని శంకర్రావు – మంజుల ప్రిన్సిపాల్ కలకోటి శేషాద్రి – నిర్మల వినోద్ కుమార్ – సుకన్య స్వర్గీయ కొత్తకోట శ్రీనివాసులు – శ్రీమతి పార్వతమ్మ వారి కుమారుడు సంపత్ కుమార్ నిర్వహించినారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు.

అన్నప్రసాద వితరణ దాతలు మాట్లాడుతూ మన భారతదేశంలో హిందూ దేవాలయాలను హిందు సంస్కృతులను ఆచరిస్తూ హిందూ దేవ దేవతలను పూజించాలి దేశంలో ఉన్న శిథిలవస్తా స్థితిలో ఉన్న దేవాలయాలు చాలా ఉన్నాయి వాటిని ప్రభుత్వం దత్తత తీసుకొని పునరుద్ధరించి మళ్లీ భక్తులకు అందుబాటులోకి తేవాలి భక్తులకు భగవంతుని అనుగ్రహం పొందే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు

ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి ఉపాధ్యక్షులు తుర్పటి శంకర్ గురుస్వామి ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి మరియు గురు స్వాములు సుక్క సుదర్శన్ పెద్దగోని రమేష్ గౌడ్ కుంటల శశికాంత్ పల్సం రాజేష్ గౌడ్ కొలను స్వామిదాస్ పాశం కృష్ణ చోల్లేటి పాండు రంగచారి గంట నాగరాజు పాశం సాయికిరణ్ కొలికిపోగు కిరణ్ తూర్పాటి వెంకటేష్ ప్రసాదం అనిల్ చెరుకుపల్లి వేణుమాధవ్ రెడ్డి కౌశిక్ రెడ్డి సుక్క రాంచరణ్ తూర్పాటి గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.



## ఫుడ్ ఫ్యాక్టరీ హెూటల్ ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

### పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆవేజ్ చిస్తి


**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణంలో ఏరియా ఆసుపత్రి రోడ్డులో అమర్నాథ్ కంటి ఆసుపత్రికి ఎదురుగా బి నవీన్ నూతనంగా ఏర్పడ్డ ఫుడ్ ఫ్యాక్టరీ హెూటల్ ను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. అనంతరం హెూటల్ యాజమాన్యాన్ని అభినందించి ప్రొప్రైటర్ నవీన్ ను ప్రశంసించారు. నేటి యువత ఉద్యోగాల కోసం ప్రభుత్వాలపై ఆధారపడి ఉండకుండా స్వయంకృషితో వ్యాపారాలలో స్థిరపడి స్ఫూర్తిదాయకంగా ఉండాలని ఎమ్మెల్యే అన్నారు. నవీన్ హెూటల్ మేనేజ్మెంట్ చదువుకుని ఉద్యోగం చేస్తే తన వరకే లబ్ధి చేకూరుతుంది. ఆ విధంగా కాకుండా తాను బ్రతుకుతూ నలుగురికి ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో సొంతంగా ఫుడ్ ఫ్యాక్టరీ హెూటల్‌ను ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని ఆయనను అభినందించారు. హెూటల్ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆవేజ్ చిస్తి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, కౌన్సిలర్లు దిడ్డి కాడి భగత్, బీరపాక నరసింహ, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, అనాజపురం మాజీ సర్పంచ్ మల్లేష్, గ్యాస్ చిన్న, బెండ శ్రీకాంత్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా క్షమాపణలు చెప్పాలి

### - పిఎసిఎస్ ఆత్మకూరు వైస్ చైర్మన్ గంధమల్ల జహంగీర్

### బిజేపి నాయకులకు అంబేద్కర్ పై రాజ్యాంగంపై గౌరవం లేదు

**మోటకొండూరు, డిసెంబర్ 25(వార్తా వేదిక సూర్య):**
భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కేంద్ర మంత్రి అమిత్ షా నిండు సభలో అవమానపరిచినందున వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆత్మకూర్ ఎం సింగిల్ విండో వైస్ చైర్మన్ గందమల్ల జహంగీర్ అన్నారు. ఆయన మిడియాతో మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పట్ల, వారు రాసిన రాజ్యాంగం పట్ల ఏ మాత్రం గౌరవం ఉన్నా వెంటనే జాతికి క్షమాపణ చెప్పాలని అన్నారు. అమిత్ షా క్షమాపణ చెప్పకపోతే బిజెపి నేతలు తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని అమిత్ షా మాటలు చూస్తుంటే వారికి వారి పార్టి నాయకులకు రాజ్యాంగం పట్ల, అంబేత్కర్ పట్ల ఎలాంటి గౌరవం లేదని స్పష్టం అవుతుందని అన్నారు.



మనువాద పార్టిలకు రాజ్యాధికారం అప్పజెప్పితే బడుగు బలహీనర్గాలకు అన్యాయం జరుగుతుందని మరో సారి బట్టబయలు అయిందని తెలిపారు.

కాంగ్రెస్ నేతృత్వంలో సెక్యులర్ పార్టీలని ఒక తాటిపైకి వచ్చి బీజేపి మళ్ళీ అధికారంలోకి రాకుండా చూడాలనీ అన్నారు.






## దేవరకొండ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో
# మనుస్మృతి గ్రంథ ప్రతులు దహనం

**దేవరకొండ డిసెంబర్ 25న్యూస్ (వార్త వేదిక సూర్య):**
దేవరకొండ స్థానిక బస్టాండ్ సెంటర్లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మనుస్మృతి గ్రంథ పతులను గురువారం దహనం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు మాదిగ మాట్లాడుతు మనువు రాసినటువంటి మనుస్మృతి గ్రంథం సమ సమాజం సమానంగా లేకుండా నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను నిర్మించి సతీసహగమనం భర్త చనిపోతే భార్య భర్త స్థితిపైమంటలో సజీవంగా దహనం కావడం హిందూమతంలో వర్ణ వ్యవస్థను నిర్మించి బ్రాహ్మణులు క్షత్రియులు వైశ్యులు శూద్రులుగా మనుస్మృతి గ్రంథంలో రాయబడి ఉన్నది శూద్రులు అనేవారు పై ఉన్న మూడు వర్ణాలకు సేవ చేసుకుంటూ పోవాలని వేట్టి చాకిరి చేయాలని మనుధర్మ శాస్త్రంలో నీ నీచమైన అంటరానితనం సంస్కృతి ఉన్నదని ఈ గ్రంథం మార్పు చెయ్యాలని ఆనాడు 1927 డిసెంబర్ 25వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు మనుస్మృతి గ్రంథాన్ని తగలబెట్టడం జరిగింది. అదే స్ఫూర్తిగా ఈరోజు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మనుస్మృతి ప్రతులను దహనం చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో యేకుల రాజారావు కంబాలపల్లి వెంకటయ్య చొల్లేటి భాస్కరాచారి నూనే సురేష్ కాట్రావత్ రాజు నాయక్ చంద్రమౌళి జిల్ల లక్ష్మయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఏసుప్రభు కృపతో
# సుఖసంతోషాలతో జీవించాలి

**- ఏ ఎస్ పి రాముల నాయక్**

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 25(వార్తా వేదిక సూర్య):**
నల్లగొండ పట్టణ పరిధిలోని స్థానిక మిర్యాలగూడ రోడ్ లో గల హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చి ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటుచేసిన ,క్రిస్మస్ వేడుకలకు ఏఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా చిన్నారులు పలు క్రీస్తు





గీతాలకు నృత్య ప్రదర్శనలు చేశారు, అదేవిధంగా క్వయర్ టీమ్స్ ప్రత్యేకమైన క్రిస్మస్ గీతాలను ఆలపించారు, ఈ సందర్భంగా పాస్టర్ పి ఆర్ డేవిడ్ క్రిస్మస్ సందేశాన్ని అందించారు. అనంతరం ఏ ఎస్పీ రాములు నాయక్ మాట్లాడుతూ.. ప్రపంచ శాంతి కోసం, అందరూ బాగుండాలని క్రైస్తవులు ప్రార్థనలు నిర్వహిస్తారని అదేవిధంగా పోలీస్ శాఖ కూడా ప్రజల సంక్షేమం కోసం రక్షణ కోసం పని చేస్తారని తెలిపారు, ప్రతి ఒక్కరూ మత సామరస్యానికి ప్రతీకగా జీవించాలని అప్పుడే ప్రశాంతమైన వాతావరణం నెలకొంటుందని ఆయన సూచించారు, పాస్టర్స్ డేనియల్, వినోద్ కుమార్లు మాట్లాడుతూ..సర్వ మానవాళి రక్షణ కోసం ఏసుప్రభు జన్మించి వారి పాపాలను రూపుమాపేందుకు రక్తం చిందించి సిలువ మరణం ఉంది తిరిగి లేచిన గొప్ప దేవుడని యేసయ్య సేవలను కొనియాడారు, ప్రతి ఒక్కరు ఏసుప్రభు చూపిన మార్గంలో నడుచుకొని తమ జీవితాలను మార్చుకోవాలని అదేవిధంగా దేశ ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో పాస్టర్స్ సంఘ సభ్యులు పెద్దలు పాల్గొన్నారు.

# స్థానికేతరుల ఓటర్లు తొలగించాలి

**ఒకే కుటుంబంలో భార్య భర్తల ఓట్లు ఒకే వార్డులో ఉండేలా చూడాలి**

**నాపై వస్తున్న ఆరోపణలను ఖండిస్తున్న.. మాజీ వార్డు సభ్యుడు ఎలిమినేటి సాయి**

**దేవరకొండ డిసెంబర్ 25 న్యూస్(వార్త వేదిక సూర్య):**



దేవరకొండ నియోజకవర్గంలోని కొండమల్లేపల్లి పట్టణం లోనిఒకటవ వార్డులో స్థానికేతరుల ఓట్లు అధిక మొత్తంలో చేర్చారని, మరికొందరు ఓట్లు తొలగింపుకు దరఖాస్తు చేశారని గత కొన్ని రోజులుగా చర్చ జరుగుతుంది. ఈ విషయమై మాజీ వార్డు సభ్యుడు ఎలిమినేటి సాయి బుధవారం మాట్లాడుతూ స్థానికంగా నివాసం లేని వారి ఓట్లను ,భార్య ఒక దగ్గర భర్త ఒక దగ్గర వంటి ఓట్లతో 380 ఓట్లు ఉన్న ఒకటో వార్డులో 543 ఓటర్లను చేర్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా చేర్చిన స్థానికేతరుల ఓట్లను తొలగించాలని రెండు నెలల క్రితం కలెక్టర్, ఆర్డీవోకు ఫిర్యాదు చేశానని పేర్కొన్నారు. ఈ విషయం పట్టించుకోకుండా కొందరు నాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, కొంతమంది ఓటర్ల జాబితా నుండి తొలగించేందుకు నేను దరఖాస్తు చేశానని తప్పుడు ఆరోపణలు చేయడం సరి కాదన్నారు. నూతన ఓటర్లు చేర్చిన, తొలగించిన స్థానిక బిఎల్ఓ కు సమాచారం ఉంటుందని అన్నారు. సదరు అధికారి అప్పుడే ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. భార్యది ఒక వార్డులో, భర్తది ఒక వార్డులో ఓటు ఉండడం సమంజసమా అని ప్రశ్నించారు .ఒకే వ్యక్తికి కొండమల్లే పల్లిలో రెండు వార్డులలో ఓట్లు, అతని సొంత గ్రామంలో ఓట్లు కొందరికి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశాడు. అధికారులు స్పందించి ఒకటో వార్డు ఓట్లను క్షుణ్ణంగా పరిశీలించి స్థానికేతలను తొలగించాలని అన్నారు. లేని పక్షంలో ఈసీకి ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. స్థానికేతరుల ఓటర్లు తొలగించాలని నేను అధికారులకు ఫిర్యాదు చేస్తే కొంతమంది నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఒకటో వార్డు ప్రజల విశ్వాసం ,నమ్మకంతో రెండు పర్యాయాలు వార్డు మెంబర్గా గెలిసి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసుకుంటున్నారని ఆయన అన్నారు. వీలైనంత తొందరలో అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.





## ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాల్లోనే
# ఆశాలకు 18వేల కనీస వేతనం అమలు చేయాలి

**మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

**కాంగ్రెస్ ఆశాలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానం అమలు చేయాలి**

**లేదంటే ఆశాల పోరాటం ఉధృతం చేస్తాం**

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 25(వార్తా వేదిక సూర్య):**
ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ 18,000/ లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని పీఫ్, ఈ ఎస్ ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని లేదంటే ఆశాలు సమ్మెకు సిద్ధమవుతారని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 15 నుండి 31తేది వరకు నిర్వహించే రాష్ట్ర బస్సు జాత నల్లగొండకు చేరుకుంది. ఈ సందర్భంగా జాతకు బతుకమ్మలు బోనాలతో ఆశా వర్కర్లు, సిఐటియు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎస్.బి.ఆర్ ఫంక్షన్ హాల్ లో డి మహేశ్వరి అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, ఆశాల వేతనాలు పెంచడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కనీస వేతనం 18వేల రూపాయలు పెంచుతామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ఆశాల ఓట్లతో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆశాల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నాయకత్వంలో ఆరోగ్యశాఖ మంత్రి, రాష్ట్ర ఉన్నాతాఅధికారులకు ,ఎమ్మెల్యేలకు, మంత్రులకు, అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన సమస్యలు పరిష్కరించలేదని అన్నారు.

బస్సు జాత రథసారథి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి జయలక్ష్మి, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి లు మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం స్కీం లో భాగంగా గత 19 సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఆశ వర్కర్లు పనిచేస్తున్నారు, వీరంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలు, రాత్రనకా పగలనకా ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరం ప్రజల ఆరోగ్య సేవలు అందిస్తూ డెలివరీల సందర్భంగా రెండు మూడు రోజులు కుటుంబాన్ని వదిలి హాస్పిటల్ వద్ద కలిసి వస్తుందని ,రాష్ట్ర ప్రభుత్వ ఆశాలను ఎట్టి చేయించు కుంటుందని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసులు మాత్రం అమలు చేయలేదని దీనివల్ల తెలంగాణలతోపాటు దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఆశలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనాకాలంలో ఆశల శ్రమను గుర్తించిన వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆశా వర్కర్లు గ్లోబల్ లీడర్స్ అని ఆశాలకు అవార్డును ప్రకటించింది. కానీ మన కేంద్ర ప్రభుత్వం నేటికీ ఆశల శ్రమను గుర్తించడానికి సిద్ధపడట్లేదు పైగా ఎన్ హెచ్ ఎం స్కీంకు బడ్జెట్ ను తగ్గిస్తుంది, కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి సంగం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు లేకుండా చేసి కార్మిక హక్కులను కాలరాస్తుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని వీటికి వ్యతిరేకంగా నిర్వహించే ఆశ వర్కర్ల బస్సు జాత డిసెంబర్ 31న హైదరాబాద్ ఇందిరాపార్కు దగ్గర జరిగే ముగింపు బహిరంగ సభలి ను ను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఎస్ బి ఆర్ ఫంక్షన్ హాల్ నుండి సుభాష్ విగ్రహం, మైసయ్య విగ్రహం మీదుగా పెద గడియారం వరకు ఆశ వర్కర్ల భారీ ప్రదర్శన నిర్వహించారు. ఆశ వర్కర్ల బస్సు జాతాలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ నీలాదేవి, రాష్ట్ర కోశాధికారి గంగమని, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ సాధన, రాష్ట్ర సహాయ కార్యదర్శి కే సునిత ఎన్ పద్మ ఏం బాలమణి ల బృందం పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ, ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి టి వెంకటమ్మ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు దండంపల్లి సత్తయ్య, ఏర్పుల యాదయ్య, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాంపల్లి చంద్రమౌళి, కుమ్మరి శంకర్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, దయానంద్, అద్దంకి నరసింహ, బిమగాని గణేష్, పోలే సత్యనారాయణ, వరికుప్పల ముత్యాలు, అవుట రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ను అవమానించిన
# అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

**- మల్లం మహేష్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి**

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 25(వార్తా వేదిక సూర్య):**
భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ చిట్యాల మండల ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక మేకల లింగయ్య భవనంలో అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్లో అవమానించేలా వ్యాఖ్యానించిన కేంద్ర హోంమంత్రిని వెంటనే భర్త రఫ్ చేయాలన్నారు. దేశ ప్రజలు జీవించడానికి కావలసినటు వంటి స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం విలువలను అందించిన మహనీయులు అంబేద్కర్ అని గుర్తు చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరు పదే పదే స్మరించడం ఏ నేరం కిందికి వస్తుందో అమిత్ షా దేశ ప్రజలకు తెలుపాలన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం అమిత్



షా కూడా తమ పదవికి ప్రమాణ స్వీకారం చేసిన విషయాన్ని మర్చిపోవదని గుర్తు చేశారు. మూడోసారి బిజెపి అధికారంలో వచ్చినప్పటి నుంచి పదేపదే రాజ్యాంగం మీద అంబేద్కర్ మీద దేశవ్యాప్తంగా విషం చిమ్మే కార్యక్రమాలు చేస్తుందని దీన్ని ఉపసంహరించుకోకపోతే భారత దేశ ప్రజలందరూ నిరసనను బిజెపి నాయకులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. 10 సంవత్సరాలుగా అంబేద్కర్ ప్రచురణలను ముద్రించకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అంబేద్కర్ మీద వాళ్లకు ఉన్న ఆకస్సుకు నిదర్శనం అన్నారు. అమిత్ షా చేసిన వాక్యాలను పార్లమెంట్ సాక్షిగా ఉపసంహరించుకోవాలని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జిట్టా రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్డగాని మహేష్ నాయకులు మహమ్మద్ యాకూబ్ జిట్టా సురేష్ జోకు గణేష్ పరమేష్ బూరుగు గోపి తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండలో మాల మహానాడు ఆధ్వర్యంలో మనుస్మృతి దహన్ దివాస్

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 25(వార్తా వేదిక సూర్య):**
నల్లగొండ జిల్లా కేంద్రం లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బుదవారం జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు ఆధ్వర్యంలో మనుస్మృతి ని దహనం చేశారు. ఈ సందర్భంగా గోలి సైదులు మాట్లాడుతూ... 1927 డిసెంబర్ 25 వ తేదీన ముంబాయికి దక్షిణంగా 150 కిలోమీటర్ల దూరంలో మహారాష్ట్రలోని రాయగడ్ జిల్లాలో ఉన్న మహద్ అనే చిన్న పట్టణంలో డా.బి.ఆర్. అంబేద్కర్ 'మనుస్మృతి' గ్రంథాన్ని బహిరంగంగా తగులబెట్టారు. ఈ స్ఫూర్తిని తీసుకొని అప్పటినుంచీ దళితులు, అంబేద్కరైట్లు ఆ రోజును 'మనుస్మృతి దహన్ దివాస్ (మనుస్మృతి బర్నింగ్ డే) గా పాటిస్తూ ఏటా అదేరోజు 'మనుస్మృతి' ని తగులబెడుతూ వస్తున్నారు. బ్రాహ్మణీయ సంస్కృతికి మూలమైన మనువాదానికి వ్యతిరేకంగా అంబేద్కర్ నేతృత్వంలో మొదలైన దళిత ఉద్యమంలో ఈ ఘటనను ఒక మైలురాయిగా భావిస్తారు. నేలలో అరడుగులోతు, నలువైపులా అడుగున్నర పొడవు( అడుగున్నర చౌకం) ఉండే విధంగా గొయ్యి తీసి దానిని గంధపు చెక్క ముక్కలతో నింపి 'మనుస్మృతి' గ్రంథాన్ని దానిపై ఉంచి హిందువులు నిర్వహించే అంత్యేష్టి లాగే ఆ క్రతువును నిర్వహించడం జరిగింది. ఆ రోజు రాత్రి తొమ్మిది గంటలకు నిర్వహించిన ఈ



దహన కార్యక్రమాన్ని ఐదారుగురు బౌద్ధ సాధువులు పర్యవేక్షించారు. ఆరోజు ఆ ప్రదేశంలో 'ఇదే మనుస్మృతి దహన భూమి', 'అంటరానితనాన్ని రూపుమాపండి', 'బ్రాహ్మణీయ సంస్కృతిని పాతిపెట్టండి' వంటి నినాదాలు చేస్తూ భవిష్యత్తులో భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా మనవాద రాజ్యాంగం చేసే విధంగా మనువాదులు ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంనీ ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి తెలగమల్ల యాదగిరి మాట్లాడుతూ.. మనువాదుల నిర్మించినటువంటి నిచ్చెన మెట్ల వ్యవస్థలో అట్టడుగునున్న దళిత



జాతిని జంతువుల కంటే హీనంగా చూస్తూ మూతికినంత,ముడ్డికి చీపురు,మెడలో గంట అటువంటి హీన పరిస్థితి నుండి అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసి అనేక హక్కులు, అవకాశాలు కల్పిస్తే ఇప్పుడు బ్రాహ్మణీయ వ్యవస్థను రూపుమాపడానికి వ్యతిరేకంగా పోరాడవలసినటువంటి దళిత జాతే బ్రాహ్మణీయ వ్యవస్థను పటిష్ట పరచడానికి ప్రయత్నాలు జరుగుతున్నటువంటి సందర్భం చాలా దురదృష్టకరం విచారకర మని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గాలి రవికిషన్, చింతమల విజయకుమార్, కోలా సాయి, కిషోర్ బొల్లు, శశాంక్, గాదరి పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

క్లాసిఫైడ్స్
వార్త వేదిక సూర్య తెలుగు
దినపత్రికలో ప్రకటనల కొరకు
ఈ నంబర్‌లో
99853 89183
సంప్రదించండి..




మీ చిన్నారుల పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటే
మా వార్తావేదిక సూర్య దినపత్రికలో కేవలం 650 రూ॥లకే ప్రచురించబడును.
వివరాలకు సెల్: 9985389183



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# అరూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**రామన్నపేట, డిసెంబర్ 25 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమములో ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ చిట్టేడి జనార్దన్ రెడ్డి ,డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహ రెడ్డి మండ ల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి చారి గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ గారు మాజీ సర్పంచ్ జినకల దానయ్య వలిగొండ సిపిఐ పార్టీ కార్యదర్శి పోలేపాక యాదయ్య మాజీ సర్పంచ్ పోలేపాక చెన్నయ్య మచ్చ గిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్ గారుమాజీ గ్రామ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు యాదవ సంఘం అధ్యక్షుడు కసరబోయిన లింగయ్య చర్చ్ పాస్టర్ మరియు పోలేపాక స్వామి పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరా సోదరిమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కటింగ్ కార్యక్రమం జరిగినది .ఈ కార్యక్రమంలోగ్రామ పెద్దలకు ఘనంగా సన్మానం నిర్వహించారు.

# యువజన కాంగ్రెస్ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ప్రోటోకాల్ విస్మరించిన వారిపై చర్యలు తీసుకోవాలి

- యువజన కాంగ్రెస్ మోటకొండూరు మండల ఉపాధ్యక్షులు జూకంటి మధు
- కార్యక్రమంలో పాల్గొని మళ్లీ ప్రోటోకాల్‌పై యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంది
- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు సమాచారం ఇవ్వకుండా ఫ్లెక్సీలో ఫోటో వేయకుండా కార్యక్రమం నిర్వహిస్తారా.



**మోటకొండూరు, డిసెంబర్ 25(వార్తా వేదిక సూర్య):** ఇటీవలి యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో జిల్లా అద్యక్షుడు గా ఎన్నికైన మంగ ప్రవీణ్ మోటకొండూరు మండల కేంద్రంలో జరిగిన యువజన కాంగ్రెస్ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మరుసటి రోజు ప్రోటోకాల్ విషయంలో మాట్లా డుతూ సోషల్ మీడియా వేధికగా ఒక విడియో రిలీజ్ చేశారు.హా వీడియోపై ఇటీవలి యువజన కాంగ్రెస్ మోటకొండురు మండల ఉప అద్యక్షుడుగా ఎన్నికైన జూకంటి మదు ఘాటుగా స్పందించారు.

ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ప్రోటోకాల్ విషయం గురించి మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్, మోటకొండూరు లో జరిగిన యువజన కాంగ్రెస్ ఆత్మీయ సన్మాన సమ్మేళనం కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించారా,పాటించకుండా చేసిన కార్యక్రమంలో మీరు ఎలా పాల్గొన్నారు అని ప్రశ్నించారు.నిర్వాహకులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ లో ప్రభుత్వ విప్,ఐలయ్య ఫొటో లేకపోవడంపై మీరు ఎందుకు స్పందించలేదు అని అన్నారు.ఆయనకు సమాచారం ఇయ్యకుండ నిర్వహించిన కార్యక్రమంలో మీరు పాల్గొనడం వెనుక ఆంతర్యం ఎంటో చెప్పాలన్నారు.నేను కూడా ఇటీవలి యువజన కాంగ్రెస్ ఎన్నికలో పార్టీ ఆదేశాల మేరకు ఎన్నికల్లో పాల్గొని గెలవడం జరిగింది నన్ను మీటింగ్ లోకి ఆహ్వానించకపోవడం ప్రోటోకాల్ విస్మరిచినట్టు కాదా అని గుర్తు చేశారు.ప్రోటోకాల్ లేకుండా నిర్వహించిన కార్యక్రమంలో మీరు నేరుగా బహిరంగ ర్యాలీలో పాల్గొనీ మళ్ళీ ప్రోటోకాల్ గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.మీకు నిజంగా చిత్త శుద్ధి ఉంటే మొన్న జరిగిన కార్యక్రమంలో ప్రోటోకాల్ విస్మరించి కార్యక్రమం నిర్వహించిన వారిపై యువజన కాంగ్రెస్ జిల్లా కమిటీ తరపున చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రోటోకాల్ ఉల్లంఘన కారకులను సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు.

## స్పోర్ట్స్ | SPORTS

# పంత్ పరిస్థితుల్ని గౌరవించడం నేర్చుకోవాలి

**- దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ సూచన**

టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ పరిస్థితుల్ని గౌరవించడం నేర్చుకోవాలని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ సూచించాడు. ఐదు టెస్టల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన టీమిండియా.. మూడు టెస్టులు ముగిసే సరికి 1-1తో సమంగా నిలిచింది. ఇరు జట్ల మధ్య నాలుగో టెస్ట్ మెల్‌బోర్న్ వేదికగా గురువారం నుంచి ప్రారంభం కానుంది. తొలి మూడు మ్యాచ్‌ల్లో రిషభ్ పంత్ చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేదు. ఈ క్రమంలోనే అతనికి గవాస్కర్ పలు సూచనలు చేశాడు. 'రిషభ్ పంత్ పరిస్థితులను గౌరవించడం నేర్చుకోవాలి. అతని ఆట దూకుడుగానే ఉంటుంది. ఈ విషయం నేను కాదనను. కానీ క్రీజులోకి వచ్చిన తొలి అరగంట పాటు పరిస్థితుల్ని, మంచి బంతుల్ని గౌరవించాలి. పంత్ బ్యాటింగ్‌కు వచ్చే సరికి భారత్ 500 పరుగులు దాటేసి ఉంటే ఆరంభంలోనే దూకుడుగా ఆడటం తప్పు కాదు. కానీ క్రీజులోకి అడుగుపెట్టినప్పటి నుంచే ప్రతీ బంతిని బాదాలనే రీతిలో బ్యాటింగ్ చేయకూడదు. ప్యాట్ కమిన్స్, జోష్ హజెల్ వుడ్ అతన్ని ఇబ్బంది పెట్టారు. స్కాట్ బోలాండ్ సైతం పంత్‌ను కుదురుకోనివ్వలేదు. అరౌండ్ బాల్స్‌తో ఇబ్బంది పెట్టాడు.'అని సునీల్ గవాస్కర్ చెప్పుకొచ్చాడు. మొత్తం ఐదు ఇన్నింగ్స్‌ల్లో రిషభ్ పంత్ 19.20 సగటుతో 96 పరుగులే చేశాడు. మరోవైపు ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ మాథ్యూ హెడెన్ మాత్రం రిషభ్ పంత్ తన ఫియర్‌లెస్ గేమ్‌ను కొనసాగించాలని సూచించాడు. అటాకింగ్ గేమ్ అతనితో పాటు టీమిండియాకు కూడా ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డాడు. 'రిషభ్ పంత్‌కు నేను పెద్ద అభిమానిని. అతనో విభిన్నమైన ఆటగాడు. అతని సామర్థ్యంపై ఎలాంటి సందేహం లేదు. అతను దూకుడుగా ఫియర్ లెస్ బ్యాటింగ్ చేయాలనే నేను కోరుకుంటాను. ఎందుకంటే అతను జట్టు మెరుగైన స్థితిలో ఉన్నప్పుడే బ్యాటింగ్‌కు వస్తాడు. కాబట్టి అటాకింగ్ గేమ్ అతనితో పాటు జట్టుకు కలిసొస్తుంది. రోహిత్ శర్మలాగా బౌలర్లపై విరుచుకుపడాలి. రిషభ్ పంత్ నుంచి అలాంటి ఇన్నింగ్స్‌లను ఈ సారి ఇంకా చూడలేదు. ఆసీస్ కండిషన్స్‌కు అతను భయపడాల్సిన అవసరం లేదు.





# కీలక పోరుకు టీమిండియా సిద్ధం

**ఆస్ట్రేలియాతో అమీతుమీ తేల్చుకోనున్న భరత్**

**గెలవడమే లక్ష్యంగా టీమిండియా వ్యూహాలు**

**నేటినుండి మెల్‌బోర్న్ వేదికగా నాలుగో టెస్ట్**

**ఐదు టెస్టల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా కీలక పోరుకు సిద్ధమైంది. గురువారం నుంచి మెల్‌బోర్న్ వేదికగా జరిగే నాలుగో టెస్ట్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియాతో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ ఐదు టెస్టల సిరీస్‌లో ఇరు జట్లు చెరో మ్యాచ్ గెలిచి 1-1 తో సమంగా నిలిచిన విషయం తెలిసిందే. గబ్బా వేదికగా జరిగిన మూడో టెస్ట్‌లో టెయిలెండర్ల అసాధారణ ప్రదర్శనతో ఓటమిని తప్పించుకున్న టీమిండియా.. రెట్టించిన ఆత్మవిశ్వాసంతో ఉంది.**



ఇదే జోరులో బాక్సింగ్ డే టెస్ట్‌లో ఆసీస్‌ను ఓడించాలని భావిస్తోంది. ఈ మ్యాచ్ గెలవడమే లక్ష్యంగా వ్యూహాలు రచించిన టీమిండియా.. తుది జట్టు విషయంలో కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇద్దరు స్పిన్నర్లతో బరిలోకి దిగాలని భావించిన టీమిండియా.. పేస్ ఆల్‌రౌండర్, తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డిపై వేటు వేయనున్నట్లు ఆసీస్ పర్యటనలో ఉన్న మీడియా ప్రతినిధులు వెల్లడించారు. బౌలింగ్‌లో అంతగా ప్రభావం చూపలేకపోతున్న నితీష్ కుమార్ రెడ్డి స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ను ఎక్స్‌ట్రా స్పిన్నర్‌గా తీసుకోవాలని టీమిండియా మేనేజ్‌మెంట్ నిర్ణయించి నట్లు తెలుస్తోంది. నితీష్ కుమార్ రెడ్డి బ్యాట్‌తో పర్వాలేదనిపించినా.. బౌలింగ్‌లో తేలిపోయాడు. దాంతో బౌలింగ్ విభాగం బలహీనంగా మారిపోయింది. మరో స్పిన్నర్‌గా రవీంద్ర జడేజా కొనసాగనున్నాడు. మెల్‌బోర్న్ టెస్ట్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఓపెనర్‌గా బరిలోకి దిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వ్యక్తిగత కారణాలతో



రోహిత్ తొలి టెస్ట్‌కు దూరం కాగా.. అతని గైర్హాజరీలతో కేఎల్ రాహుల్ రాణించాడు. దాంతో రెండో టెస్ట్‌కు రోహిత్ అందుబాటులోకి వచ్చినా.. రాహుల్‌నే ఓపెనర్‌గా కొనసాగించారు. అతని కోసం రోహిత్ శర్మ మిడిలార్డర్‌లో ఆడాడు. కానీ గత రెండు టెస్ట్‌ల్లో అతను దారుణంగా విఫలమయ్యాడు. మూడు ఇన్నింగ్స్‌ల్లో సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. ఈ క్రమంలోనే రోహిత్ శర్మను మళ్లీ ఓపెనర్‌గా బరిలోకి దించాలని టీమిండియా మేనేజ్‌మెంట్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. రోహిత్ ఓపెనర్‌గా బరిలోకి దిగితే కేఎల్ రాహుల్ ఫస్ట్ డౌన్‌లో ఆడనున్నాడు. శుభ్‌మన్ గిల్ ఐదో స్థానంలో బ్యాటింగ్ చేసే ఛాన్స్ ఉంది. పేసర్లుగా జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్ కొనసాగే ఛాన్స్ ఉంది. సిరాజ్‌ను పక్కనపెట్టాలని భావిస్తే హర్షిత్ రాణా తుది జట్టులోకి వస్తాడు. మరోవైపు తొలి టెస్టులో బుమ్రా అత్యుత్తమ ప్రదర్శన వల్లే భారత్ నెగ్గింది. ఆ మ్యాచ్‌లో బుమ్రాకు మిగతా బౌలర్ల నుంచి కాస్త సహకారం లభించింది. కానీ, రెండో టెస్టులో హెడ్‌ను భారత్ ఆపలేకపోయింది. ఓ ఎండ్‌లో బుమ్రా ఒత్తిడి పెంచినప్పటికీ, మిగతా బౌలర్లు రాణించలేకపోయారు. ఇక మన బ్యాటర్లూ విఫలమవడం వల్ల ఆ మ్యాచ్‌లో భారత్‌కు ఓటమి తప్పలేదు. ఇక గబ్బా టెస్టులో బుమ్రాది ఒంటరి పోరాటమే. బ్యాటర్లూ తేలిపోయారు. మిగతా బౌలర్లూ చేతులెత్తేశారు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో అతడు ఓ వైపు వికెట్లు పడగొడుతూన్నా, మరోవైపు నుంచి ఏ బౌలర్ కూడా కనీసం ప్రభావం చూపలేదు. ఆస్ట్రేలియా కోల్పోయిన తొలి 6 వికెట్లలో 5 బుమ్రానే పడగొట్టం విశేషం. ఆసీస్ బ్యాటర్లు బుమ్రా బౌలింగ్‌లో భారీ షాట్లకు పోకుండా జాగ్రత్తగా ఆడుకుంటూ, మిగత బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. దీంతో ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ సాధించింది. అయితే ఆ మ్యాచ్‌లో వర్షం కలిసొచ్చి మ్యాచ్ డ్రా గా ముగిసింది. దీంతో సిరీస్ 1-1తో సమంగా ఉంది. కాగా, మెల్‌బోర్న్ వేదికగా జరగనున్న నాలుగో మ్యాచ్‌లో పేస్‌కు అనుకూలించే పిచ్‌ను బుమ్రా బౌలింగ్ దళం ఎలా ఉపయోగించుకుంటుందన్నది కీలకం. బుమ్రా ఉత్తమ ప్రదర్శన చేస్తాడనడంలో ఎవరికీ డౌట్ లేదు. అయితే మిగతా పేసర్లు మరో ఎండ్‌లో అతడిసి సహకరిస్తే, ఆసీస్ బ్యాటర్లకు చెక్ పెట్టొచ్చు. ముఖ్యంగా హెడ్‌ను కంట్రోల్ చేయాలి. అతడిని మాటలతో రెచ్చగొడుతున్న సిరాజ్, బౌలింగ్‌లో మాత్రం ప్రభావం చూపట్లేదు. అయితే మెల్‌బోర్న్ పిచ్ అతడికి సహకరించవచ్చు. ఇక్కడ అతడు విజృంభిస్తే భారత్‌కు తిరుగుండదు. ప్రస్తుత సిరీస్‌లో బుమ్రా 21 వికెట్లతో టాప్‌లో కొనసాగుతుండగా, మిగిలిన టీమ్‌ఇండియా బౌలర్లలో 3 మ్యాచ్‌ల్లో సిరాజ్ 13 వికెట్లు, 2 మ్యాచ్‌ల్లో హర్షిత్ రాణా 4 వికెట్లు, ఒక మ్యాచ్ ఆడిన ఆకాశ్ దీప్ 2 వికెట్లు పడగొట్టాడు. అంటే ఈ ముగ్గురి వికెట్లు కలిపినా 19 మాత్రమే అవుతాయి. దీన్ని బట్టే బుమ్రా టీమ్ ఇండి యాకు ఎంత కీలకంగా మారాడో అర్థం చేసుకోవచ్చు. అయితే టీమ్‌ఇండియా బౌలింగ్ దళంలో అతడికి సహకారం కరవైంది. జట్టులో మిగతా బౌలర్ల నుంచి బుమ్రాకు ఎలాంటి సహకారం అందడం లేదు. మరి సిరీస్ గమనాన్ని నిర్దేశించే నాలుగోటెస్టులో అయినా సహచర బౌలర్లు పేస్ దళపతికి అండగానిలుస్తారా అనేది అభిమానల్లో ఆందోళన కలిగిస్తోంది.

**బాక్సింగ్ డే టెస్ట్ కోసం భారత తుది జట్టు(అంచనా)**

యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ, కేఎల్ రాహుల్, విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, ఆకాశ్ దీప్, హర్షిత్ రాణా/మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా .

# టీమ్ఇండియా మహిళల విజయఢంకా

**వెస్టిండీస్‌తో రెండో వన్డేలో భారత్ విజయం**

**యంగ్ బ్యాటర్ హర్లీన్ డియోల్ సూపర్ సెంచరీ**

**మూడు వన్డేల సిరీస్ భారత్ వశం**

వెస్టిండీస్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో టీమ్ఇండియా మహిళలు వరుసగా రెండో విజయం నమోదు చేశారు. రెండో వన్డేలో భారత్ ఏకంకా 115 పరుగుల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 358-5 స్కోర్ నమోదు చేసింది. ఇక భారీ లక్ష్య ఛేదనలో విండీస్ కూడా పోరాడింది. 46.2 ఓవర్లలో 243 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ హేలీ మ్యాథ్యూస్ (106 పరుగులు) సెంచరీతో రాణించినా, మిగతా బ్యాటర్ల నుంచి సహకారం లభించలేదు. టీమ్ఇండియాలో ప్రియా మిశ్ర 3, దీప్తి శర్మ, టిటాస్ సాధు, ప్రతికా తలో 2, రేణుకా సింగ్ 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 358-5 పరుగులు చేసింది. యంగ్ బ్యాటర్ హర్లీన్ డియోల్ (115 పరుగులు, 103 బంతుల్లో 16 ఫోర్లు) సూపర్ సెంచరీ సాధించింది. మూడో స్థానంలో వచ్చిన హర్లీన్ బౌలర్లపై విరుచుకుపడింది. ఎడాపెడా బౌండరీలు బాదేసి విండీస్ బౌలర్లను బెంబేలెత్తించింది. ఓపెనర్లు స్మృతి మంధాన (53 పరుగులు: 47 బంతుల్లో, 7%ఇ4, 2ఇ%6), ప్రతీకా రావల్ (76 పరుగులుబీ 86 బంతుల్లో 10%ఇ4, 1ఇ%6 సిక్స్), జెమీమా రోడ్రిగ్స్ (52 పరుగులు బీ 36 బంతుల్లో 6%ఇ4, 2ఇ%6) ముగ్గురు హాఫ్ సెంచరీలతో రాణించారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (22 పరుగులు) పరుగులు చేసింది. దీంతో భారత్ భారీ స్కోర్ సాధించింది. అయితే వన్డేల్లో భారత్ 350కిపైగా స్కోరు చేయడం ఇది రెండోసారి. 2022లో ఐర్లాండ్‌పై కూడా సరిగ్గా 358-5 స్కోరు చేసింది. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌ను భారత్ మరో మ్యాచ్ మిగిలుండగానే 2- 0తో దక్కించుకుంది. తొలి మ్యాచ్‌లో భారత్ 211 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. కాగా, డిసెంబర్ 27న ఇరుజట్ల మధ్య వడొదర వేదికగా మూడో వన్డే జరగనుంది.

# చరిత్ర సృష్టించిన జస్‌ప్రీత్ బుమ్రా

## 904 రేటింగ్ పాయింట్స్‌తో టాప్ బౌలర్

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అత్యధిక రేటింగ్ పాయింట్స్‌ను సొంతం చేసుకున్నాడు. తద్వారా ఈ ఘనత సాధించిన తొలి భారత పేసర్‌గా చరిత్రకెక్కాడు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్టల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో మూడు టెస్ట్‌ల్లో బుమ్రా 21 వికెట్లు తీసిన విషయం తెలిసిందే. ఈ ప్రదర్శనతో బుమ్రా తాజాగా వెల్లడించిన ఐసీసీ ర్యాంకింగ్స్‌లో తన అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకున్నాడు. 904 రేటింగ్ పాయింట్స్‌తో టాప్ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. తన కెరీర్‌లో బుమ్రా 900 ప్లస్ రేటింగ్ పాయింట్స్ అందుకోవడం ఇదే తొలిసారి. భారత్ నుంచి మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మాత్రం 904 రేటింగ్ పాయింట్స్ అందుకున్నాడు. 2016లో ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్ తర్వాత అశ్విన్ ఈ పాయింట్స్ సాధించాడు. 8 ఏళ్ల తర్వాత బుమ్రా



తాజాగా ఈ ఫీట్ అందుకున్నాడు. ఓవరాల్‌గా టెస్ట్ ర్యాంకింగ్స్‌లో 900 పాయింట్లు ధాటిన 26వ ప్లేయర్‌గా బుమ్రా నిలిచాడు. తాజా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో బుమ్రా అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. కగిసో రబడా, జోష్ హజెల్ వుడ్, ప్యాట్ కమిన్స్, రవిచంద్రన్ అశ్విన్ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. రవీంద్ర జడేజా 10వ స్థానంలో ఉన్నాడు.

బ్యాటింగ్ విభాగంలో టీమిండియా యువ ఓపెన్ యశస్వి జైస్వాల్ ఓ స్థానం దిగజారి ఐదో స్థానంలో నిలిచాడు. జోరూట్, హ్యారీ బ్రూక్, కేన్ విలియమ్సన్, ట్రావిస్ హెడ్ టాప్-4 ప్లేస్‌ల్లో నిలిచారు. భారత్‌తో వరుసగా రెండు సెంచరీలు నమోదు చేసిన ట్రావిస్ హెడ్ ఓ స్థానాన్ని మెరుగుపరుచుకున్నాడు. రిషభ్ పంత్ రెండు స్థానాలు దిగజారి 11వ స్థానంలో నిలిచాడు.

ఐదు టెస్టల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో మూడు మ్యాచ్‌లు ముగియగా.. ఇరు జట్లు చెరో మ్యాచ్ గెలిచి 1-1తో సమంగా నిలిచాయి. గబ్బా వేదికగా జరిగిన గత టెస్ట్ వర్షం కారణంగా డ్రా అయ్యింది. మెల్ బోర్న్ వేదికగా గురువారం నుంచి నాలుగో టెస్ట్ ప్రారంభం కానుంది.



# 27న థియేటర్లలో “బ్లడ్”

హారర్, సస్పెన్స్, కామెడీ కథా చిత్రాలకు ప్రేక్షకులు పట్టం కడుతున్నారు. ఆ కోవలో విభిన్నంగా తెరక్కెక్కించిన చిత్రం “బ్లడ్”. గతంలో “డేంజర్ లవ్ స్టోరీ” తో పాటు పలు చిత్రాలను నిర్మించిన అవధూత గోపాల్ దర్శక, నిర్మాతగా తీసిన చిత్రమిది. శ్రీ లక్ష్మీ కనకవర్షిణి క్రియేషన్స్ పతాకంపై గౌరవ్ హీరోగా, గోపాలరావు, నందినీ కపూర్, జబర్దస్త్ వినోదిని, రాకింగ్ రాకేష్, ప్రధాన పాత్రలలో రూపుదిద్దుకున్న ఈ చిత్రం ప్రెస్ మీట్ మంగళవారం హైదరాబాద్ లోని ఫిలిం ఛాంబర్ లో జరిగింది. దీనికి అతిథులుగా విచ్చేసిన ప్రముఖ దర్శకులు రేలంగి నరసింహారావు, “జబర్దస్త్ “ అప్పారావులతో పాటు నటుడు విజయభాస్కర్ చిత్రంప్రోమోలను ఒక్కోరు ఒక్కోటి ఆవిష్కరించగా, “జబర్దస్త్” వినోదిని, “జబర్దస్త్” చిట్టిబాబు, నటులు కొల్హాపూర్ రామచంద్ర గౌడ్, ఆనందభారతి, కొల్హాపూర్ రామకృష్ణ ఐటమ్ సాంగ్‌ను ఆవిష్కరించారు. అతిథి రేలంగి నరసింహారావు మాట్లాడుతూ, “అవదూత గోపాల్ కు సినిమా అంటే ప్రాణం. అందుకే ఆయన మంచి స్క్రిప్ట్ కుదిరినప్పుడల్లా సినిమాలు తీస్తూనే ఉన్నారు.

# అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి’ స్పెషల్ మాస్ సాంగ్

పాపులర్ యాంకర్- టర్న్- హీరో ప్రదీప్ మాచిరాజు తన సెకండ్ మూవీ ‘అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి’ తో అలరించబోతున్నారు. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెండ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ & మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, ఫస్ట్‌సింగిల్‌కి ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో సినిమాపై మంచి బజ్ నెలకొంది. క్రిస్మస్ సందర్భంగా, మేకర్స్ ప్రదీప్ మాచిరాజు, చంద్రిక రవి నటించిన సెకండ్ సింగిల్ టచ్ లో ఉండు సాంగ్ విడుదల చేసారు. లీడ్ పెయిర్ సందడి చేసిన రొమాంటిక్ నెంబర్ లే లే తర్వాత, రెండవ పాట టచ్‌లో ఉండు మాస్ అప్పీల్‌కు పర్ఫెక్ట్ లైవ్లీ, హై-ఎనర్జీ బీట్‌ను అందించింది. చంద్రిక రవి లైవ్లీ , కలర్‌ఫుల్ సెట్టింగ్‌లో ప్రదీప్ మాచిరాజుతో కలిసి డ్యాన్స్ చేస్తూ గ్లామర్‌ను యాడ్ చేసింది.





# ‘డాకు మహారాజ్’ సెకండ్ సింగిల్ చిన్ని

వైవిధ్యభరితమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తూ, వరుస భారీ విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, ఈ సంక్రాంతికి మరో వైవిధ్యభరితమైన చిత్రం ‘డాకు మహారాజ్’తో అలరించ డానికి సిద్ధమవుతున్నారు.

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వం వహిస్తున్నారు. బాలకృష్ణ మునుపెన్నడూ చూడని సరికొత్త అవతారంలో కనిపిస్తున్న ‘డాకు మహారాజ్’పై అంచనాలు రోజురోజుకి పెరిగి పోతున్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, టైటిల్ టీజర్ విశేషంగా ఆకట్టుకున్నాయి. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి, ఇటీవల విడు దలైన మొదటి గీతం ‘ది రేజ్ ఆఫ్ డాకు’కి అద్భుతమైన స్పందన లభించింది. ఇప్పుడు రెండవ గీతం చిన్ని విడుదలైంది. బాలకృష్ణ, తమన్ కలయిక అంటే పాటలపై సంగీత ప్రియుల్లో అంచనాలు ఉండటం సహజం.

ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ‘డాకు మహారాజ్’కి తమన్ అద్భుతమైన సంగీతం అందించారని మొదటి గీతంతోనే అర్థమైంది.

# “డ్రింకర్ సాయి”లో కమర్షియల్ ఎలిమెంట్స్‌తోపాటు మంచి మెసేజ్ కూడా ఉంటుంది - యంగ్ హీరో ధర్మ

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా “డ్రింకర్ సాయి”. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ నెల 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో “డ్రింకర్ సాయి” సినిమా హైలైట్స్ హీరో ధర్మ తెలిపారు. మాది గుంటూరులోని హనుమాన్ జంక్షన్. చిన్నప్పటి నుంచి యాక్టింగ్, డ్యాన్స్ అంటే ఆసక్తి ఉండేది. చిరంజీవి గారి పాటలకు డ్యాన్సులు చేసేవాడిని. స్కూల్ లో ఉన్నప్పుడు నాటకాల్లో నటించాను. అలా క్రమంగా సినిమాల మీద ఇష్టం పెరిగింది. మా తాతగారు ఎగ్జిబిటర్. హనుమాన్ జంక్షన్ లో థియేటర్ ఉండేది. మా నాన్న కాకాణి బాబు సుహాసిని, శోభన్ బాబు జంటగా పుణ్యదంపతులు సినిమాకు వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్ గా చేశారు. నాకు తెలిసిన అంకుల్ ఒకరు మీ నాన్న ప్రొడ్యూసర్ కదా నీతోనే సినిమా చేయమను అన్నారు. కానీ నాన్నకు నేను ఇండస్ట్రీలోకి వెళ్లడం ఇష్టం లేదు. మాకు కొన్ని థియేటర్స్ ఉన్నాయి. కొన్ని రోజులు ఆ థియేటర్స్‌లో వర్క్ చేశా. రోజూ సినిమాలు చూస్తుండే వాడిని. నన్ను నేను తెరపై ఎప్పుడు చూసుకుందామా అని అనిపించేది. ఇంజినీరింగ్ చదివాక నేను సొంతంగా బిజినెస్ స్టార్ట్ చేశా. లాభాలు చూశాను. ఆ తర్వాత సత్యానంద్ గారి ఇనిస్టిట్యూట్ లో చేరి యాక్టింగ్ లో శిక్షణ తీసుకున్నాను. నా అభిమాన నటుడు ప్రభాస్. ఆయన నటన చూస్తే ఎంతో నాచురల్ గా ఉంటుంది. డ్యాన్సుల్లో చిరంజీవి గారి గ్రేస్ మరే హీరోకు రాదనేది నా అభిప్రాయం. నేను సింధూరం అనే సినిమాలో నటించాను. నేను ఒప్పుకున్న ఫస్ట్ మూవీ డ్రింకర్




సాయినే. అయితే ఫస్ట్ రిలీజ్ అయ్యింది సింధూరం. ఇది నా రెండో మూవీ అయ్యింది. ఈ కథ విన్నప్పుడు ఎగ్జైట్ అయ్యాను. వాస్తవంగా ఒక వ్యక్తి జీవితంలో జరిగిన కథ ఇది. నేను వెళ్లి ఆ వ్యక్తిని కలిశాను. అతని లైఫ్ లో జరిగిన విషయాలన్నీ తెలుసుకున్నాను. అయితే మా మూవీలో వాస్తవ ఘటనలకు కొంత ఫిక్షన్ కలిపి రూపొందించాం.



# యాక్షన్ ప్యాక్డ్ సూర్య ‘రెట్రో’

వెర్సటైల్ స్టార్ సూర్య హైలీ యాంటిసిపేటెడ్ చసూర్య44, కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు, ఈ సినిమాకి ‘రెట్రో’ అనే టైటిల్‌ను చేస్తూ క్రిస్మస్ సందర్భంగా రిలీజ్ చేసిన ఎక్సయిటింగ్ టీజర్ ద్వారా టైటిల్ ని రివిల్ చేశారు. సూర్య, సుబ్బరాజ్‌ల ఫస్ట్ కొలాబరేషన్ లో వస్తున్న ఈ చిత్రాన్ని సూర్య తన 2డి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై స్వయంగా నిర్మిస్తున్నారు. టైటిల్ టీజర్ రెట్రో వరల్డ్ కి గ్లింప్స్ ని ప్రజెంట్ చేస్తోంది, ఇది ఇంటెన్స్ యాక్షన్, రొమాన్స్ , ఎమోషనల్ డెప్త్‌ను బ్లెండ్ చేసిన గ్యాంగ్‌స్టర్ డ్రామా. టీజర్ సూర్య పాత్రపై కేంద్రీకృతమై ఉంది, పూజా హెగ్డే పాత్రపై అతని ప్రేమ, హింసాత్మక ప్రపంచం నుండి బయటికి వెళ్ళడానికి అతని సంఘర్షణని ప్రజెంట్ చేస్తోంది. కాశీ ఘాట్‌లపై కూర్చున్న సూర్య, పూజల మధ్య పీస్ ఫుల్ మూమెంట్ లో టీజర్ ప్రారంభమైంది.

ఒక పవర్ ఫుల్ సన్నివేశంలో, సూర్య తన హింసాత్మక గతాన్ని విడిచిపెడతానని హామీ ఇస్తాడు, రౌడీయిజం ప్రపంచంలో భాగం కానని ప్రతిజ్ఞ చేస్తాడు.




# “దిల్ రూబా” షూటింగ్ కంప్లీట్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా “దిల్ రూబా”. ఈ సినిమాలో రుక్సర్ ఢిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. “దిల్ రూబా” చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్ మరియు ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. “దిల్ రూబా” సినిమా ఫిబ్రవరిలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా “దిల్ రూబా” సినిమా షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. అరుదైన బ్యూటిఫుల్ లొకేషన్స్ లో సినిమాను హై క్వాలిటీతో రూపొందించారు. త్వరలోనే ఈ మూవీ ఫస్ట్ లుక్, టీజర్ రిలీజ్ చేస్తామని ఈ సందర్భంగా మేకర్స్ వెల్లడించారు. ఇటీవల అనౌన్స్ చేసిన “దిల్ రూబా” సినిమా టైటిల్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది.

# ‘కేడీ ది డెవిల్’ నుంచి పాట


కన్నడ ఇండస్ట్రీలో భారీ చిత్రాలను నిర్మిస్తున్న కేవీఎన్ ప్రొడక్షన్స్ నుంచి యాక్షన్ ప్రిన్స్ ధృవ సర్జా హీరోగా ‘కేడీ ది డెవిల్’ అనే చిత్రం రానుంది. విజనరీ డైరెక్టర్ ప్రేమ్ దర్శకత్వంలో ఈ మూవీని భారీ ఎత్తు తెరకెక్కుతోంది. తాజాగా ఈ సినిమా నుంచి కన్నడ నేల ఆచార సంస్కృతులు, భారతీయ జానపద గేయాల్లోని అందాన్ని చూపించేలా ‘శివ శివ’ అనే



పాటను రిలీజ్ చేశారు. ఈ పాటను హిందీలో అజయ్ దేవగణ్, తమిళంలో లోకేష్ కనకరాజ్, తెలుగులో హరీష్ శంకర్ రిలీజ్ చేస్తూ చిత్రయూనిట్‌కు అభినందనలు తెలియ జేశారు. అర్జున్ జన్యా బాణీ, విలియం డేవిడ్ కొరియోగ్రఫీ పాటలోని డెప్త్ ఇండియన్ ఫోక్ మ్యూజిక్ గొప్పదనాన్ని చాటి చెబుతున్నాయి. కన్నడలో ఈ పాటను ప్రేమ్, కైలాష్ కేర్ ఆలపించారు. తెలుగు, తమిళంలో విజయ్ ప్రకాష్.. మల యాళంలో ప్రణవం శశి పాడారు. ఇక హిందీలో కైలాష్ కేర్, సలీమా మాస్టర్ కలిసి ఆలపించారు. కన్నడలో ఈ పాటను మంజు నాథ్ బి.ఎస్, తమిళంలో మదన్ కార్కి, తెలుగులో చంద్రబోస్ హిందీలో రక్విబ్ ఆలం, మలయాళంలో మన్ కోంబు గోపాలకృష్ణన్ రాశారు. ఆనంద్ ఆడియో లేబుల్ మీద ఈ పాటను మార్కెట్‌లోకి విడుదల చేశారు.

# ఎమోషనల్ థ్రిల్లర్ “డార్క్ నైట్”

పూర్ణ ప్రదాన పాత్రలో పి 19 ట్రాన్సమీడియా స్టూడియోస్ పతాకంపై పట్లోళ్ల వెంకట్ రెడ్డి సమర్పణలో సురేష్ రెడ్డి కొవ్వూరి నిర్మించిన ఎమోషనల్ థ్రిల్లర్ కథా చిత్రం “డార్క్ నైట్”. ప్రస్తుతం నిర్మాణ కార్యక్రమాలు పూర్తి చేసుకుని డబ్బింగ్ జరుపుకొంటోంది. ఈ చిత్రాన్ని జి.ఆర్.ఆదిత్య దర్శకత్వం వహించారు. పూర్ణ ఆమె సరసన త్రిగుణ్, నటిం చగా విధార్థ్, సుభాశ్రీ రాయగురు, మిగతా ముఖ్య పాత్రలలో నటిస్తున్నారు. ఈ సంద ర్భంగా నిర్మాత సురేష్ రెడ్డి కొవ్వూరి మాట్లాడుతూ : “తెలుగులో ఎమోషనల్ థ్రిల్లర్ గా వచ్చిన ‘అవును 1,’ అండ్ ‘అవును 2’ చిత్రాలలో పూర్ణ నటన అద్భుతంగా ఉంటుంది, ఆ చిత్రాల తోనే ఆమెకు తెలుగులో మంచి గుర్తింపు వచ్చింది. ఆ చిత్రాలకు అతీతంగా డార్క్ నైట్‌లో ఆమె నటన హైలెట్‌గా నిలుస్తుంది. మళ్ళీ ఇన్నాలకు ప్రస్తుతం వస్తున్న చిత్రాలకు అనుగుణంగా ఎమోషనల్‌గా సాగే థ్రిల్లర్ కథతో “డార్క్ నైట్” చిత్రం నిర్మించబడింది. తమిళ్ రచయిత, దర్శకుడు జి.ఆర్.ఆదిత్యా ఈ చిత్రాన్ని ఆద్యంతం అధ్బుతంగా అతీంద్రియ అంశాలతో కూడిన ఊహించని ట్విస్ట్‌లతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసే విదంగా ఈ చిత్రాన్ని మలిచాడు. నాలుగు ప్రధాన పాత్రల మధ్య సంక్లిష్టంగా అల్లిన భావోద్వేగాలతో ఉత్కంఠభరితమైన కథనాన్ని అందించారు అన్నారు.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**